Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక



**సిర్సపల్లి డంపింగ్ యార్డు రద్దు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా..**

2లో

**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 సంచిక : 239, | పేజీలు : 08, | వెల రూ. 4 రూ/ | శనివారం 28- 03 - 2026

## పది రోజుల పాటు ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై దాడులు చేయబోం

- ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై మరో పదిరోజులపాటు దాడులు నిలిపివేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.



ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై మరో పదిరోజులపాటు దాడులు నిలిపివేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.'ఇరాన్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎనర్జీ ప్లాంట్‌పై దాడులను పదిరోజుల పాటు ఏప్రిల్ 6 రాత్రి 8 గంటల వరకు నిలిపివేస్తున్నాం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. కొన్ని మీడియా సంస్థలు మిగతా 2లో

## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ
- పొరుగు దేశం నేపాల్‌లో నేపాల్ ప్రభుత్వం మారింది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు బాలేంద్ర షా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.



పొరుగు దేశం నేపాల్‌లో నేపాల్ ప్రభుత్వం మారింది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు బాలేంద్ర షా ఇవాళ ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా 2లో

### తెలుగు నాటక రంగానికి
## పూర్వవైభవం తెస్తాం

ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
తెలుగు నాటక రంగ వికాసానికి కూటమి ప్రభుత్వ కార్యాచరణ సిద్ధం చేస్తోందన్న మంత్రి దుర్గేష్
నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ... ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్



అమరావతి: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తెలుగు నాటక రంగ లోకానికి, కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

### రాజధానిని మార్చాలన్న
## ఆలోచనే రాకూడదు

**నేడు సభలో రాజధానిపై 4 గంటల చర్చ**

**పవర్... పాయింట్ ప్రజంటేషన్**

- నెల్లూరులో రాజకీయం చేయడం కాదు
- భవిష్యత్తులో రాజధానిని మార్చాలన్న ఆలోచన ఎవ్వరూ చేయకూడదనే పకడ్బందీగా చట్టబద్ధత కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.
- మంత్రి మండలి సమావేశం అజెండా ముగిసిన అనంతరం రాజధాని బిల్లుపై సహచరులతో సీఎం చర్చించారు.
- 2014లో గుంటూరు - విజయవాడ మధ్యలో రాజధాని అని పేర్కొన్నామని, ఈసారి రాజధాని సీఆర్డీయే పరిధిలోని అమరావతి అని స్పష్టంగా తీర్మానంలో పేర్కొని కేంద్రానికి పంపుతున్నామని సీఎం వివరించారు.
- 2014లో రాజధానిని గుంటూరు- విజయవాడ మధ్య ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన జగన్, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో అమరావతిని ధ్వంసం చేయాలని చూశారన్నారు



మంత్రి మండలి సమావేశం అజెండా ముగిసిన అనంతరం రాజధాని బిల్లుపై సహచరులతో సీఎం చర్చించారు.భవిష్యత్తులో రాజధానిని మార్చాలన్న ఆలోచన ఎవ్వరూ చేయకూడదనే పకడ్బందీగా చట్టబద్ధత కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రి మండలి సమావేశం అజెండా ముగిసిన అనంతరం రాజధాని బిల్లుపై సహచరులతో సీఎం చర్చించారు. 2014లో గుంటూరు - విజయవాడ మధ్యలో రాజధాని అని పేర్కొన్నామని, ఈసారి రాజధాని సీఆర్డీయే పరిధిలోని అమరావతి అని స్పష్టంగా తీర్మానంలో పేర్కొని కేంద్రానికి పంపుతున్నామని సీఎం వివరించారు. 2014లో రాజధానిని గుంటూరు- విజయవాడ మధ్య ఏర్పాటు చేసేందుకు మిగతా 2లో

### కేరళలో మార్పు కోసం ప్రజల తీర్పు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.



- యస్ , విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు.
- సంప్రదాయ రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధి - పారదర్శకత - యువ నాయకత్వం వైపు కేరళ ముందుకు సాగుతోంది అని ఈ ఎన్నికలు కేవలం రాజకీయ పోటీ కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు దిశా నిర్దేశం కోసం యవత ముందుకు రావాలని విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.
- ప్రజల స్పందన స్పష్టంగా మార్పు కనిపిస్తుందని, ఈ ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థి ఎంపీ భిను గారి లాంటి విద్యార్థి నాయకుడిగా జీవితం ప్రారంభించి, యువజన నాయకుడిగా ఎదిగి ప్రజల్లో బలమైన స్థానం సంపాదించారు

సంప్రదాయ రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధి - పారదర్శకత - యువ నాయకత్వం వైపు. మిగతా 2లో

### వచ్చే ఎన్నికల్లో బ్యాలెట్‌తో తంతే
## అమెరికాలో పడతావ్ జాగ్రత్త!"

**"అసలైన సినిమా చూపిస్తాం"**

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు ట్వీట్ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.
- అంతకముందు పెమ్మసాని చేసిన వ్యాఖ్యలపై అంబటి ఫైర్ అయ్యారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు ట్వీట్ రాజకీయ వర్గాల్లో మిగతా 2లో

### పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలు తగ్గింపు..
## ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన లోకేశ్..

**ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే మరోసారి నిరూపించుకుంది.**

- భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు.
- ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడుకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు.




భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

### త్వరలోనే విజయవాడ, అనంతపురంలో
## తలసేమియా సెంటర్లు



- ఎన్టీఆర్ బాటలోనే బాబు
- పేదలకు సంక్షేమ పథకాల అమలు
- కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది.

కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి మిగతా 2లో

### కూటమి పాలనలో విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా అంబేద్కర్ గురుకులాలు



- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాల్లో విద్య బోధనా, మెరుగైన సౌకర్యాలు
- విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ
- అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి డా.స్వామి

ఫలితాలు గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విడుదల చేశారు. 2026 - 27 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 15,020 సీట్లు, మిగతా 2లో

### "ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించి.. వనవాసం చేసిన
## మహోన్నతుడు శ్రీరాముడు.

**ఆదర్శప్రాయుడు శ్రీరాముడు: వైఎస్ జగన్**

**జంగిల్‌రాజ్‌గా మారిన రాష్ట్రం! : వైఎస్ జగన్**

**ఏపీలో నో పోలీస్, నో పోలీస్, నో పోలీస్..**

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.
- ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక జంగిల్ రాజ్‌గా మారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు.
- ఈ మేరకు గురువారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.
- 'కాగితాలపై మాత్రమే పోలీసులు కనిపిస్తున్నారు. కానీ గిరిజనులు, మహిళలు, పేదలు సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నప్పుడు, వారు సహాయంకోసం అర్థిస్తున్నప్పుడు పోలీసులు కనిపించడంలేదు.మరోవైపు నేరస్తులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు.



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. "ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించి.. వనవాసం చేసిన మహోన్నతుడు శ్రీరాముడు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని వదలని శ్రీరాముడు అందరికీ ఆదర్శప్రాయుడు. ఆ సకల గుణాభిరాముడు, శ్రీరాముడి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" మిగతా 2లో

### పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ క్రెడిట్ కొట్టేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది



- టీడీపీ నేతల వ్యాఖ్యలు సిగ్గుచేటు
- వైఎస్సార్‌సీపీ హయాంలో పల్నాడు జిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు.
- వైఎస్సార్‌సీపీ హయాంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయన్నారు

వైఎస్సార్‌సీపీ హయాంలో పల్నాడు జిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేటలో మిగతా 2లో

# రన్ ఫర్ జీసస్ టీషర్ట్స్ ఆవిష్కరణ



కర్నూలు ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ : ఎవెంజెలికల్ సపోర్టింగ్ టీం, సిటీ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే, రన్ ఫర్ జీసస్ టీషర్ట్స్ ఆవిష్కరణ, కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ ఆర్ ఆర్ డి సజీవరాజు, కన్వీనర్ దాసరిసుదీర్, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శుక్రవారం స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ దాసరి సుధీర్ మాట్లాడుతూ..ఏప్రిల్ నాలుగో తారీఖున ఉదయం 6 గంటలకు , కోల్స్,చర్చి నుండి ప్రారంభమై ఎస్బిఐ సర్కిల్ , ఆర్ఎస్ రోడ్డు , రాజ విహార్, కలెక్టరేట్, సి. క్యాంపు సెంటర్ మీదుగా, ఆర్సీఎం చర్చి బిషప్ బంగ్లా లో ముగుస్తుందని తెలిపారు. సంఘ కాపరి రెవ డాక్టర్ ఘంటా కర్ణ సాగర్ , రన్ ఉద్దేశించి వాక్య సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో, సంఘ కాపరి స్టాంటన్ , రాకుడ్ చర్చి అధ్యక్షులు ఆనందరావు, ప్రార్థన మందిరం, చర్చి కార్యదర్శి రవికుమార్, ఒలంపిక్ సంఘం విజయకుమార్, స్టాంటన్, సంఘం కమిటీ ట్రెజరర్, డేవిడ్ పాల్, కమిటీ అధ్యక్షులు సుందర్ రాజ్, మరియు రన్ ఫర్ జీసస్ సెక్రెటరీ జయకర్, ట్రెజరర్ సురేష్ , కో కన్వీనర్స్, భాను, రమేష్ , ఈశ్వర్ , ప్రవీణ్, జయపాల్, బండారు విజయకుమార్ , మల్లెపోగురాజు, రవీంద్ర, పాల్గొన్నారు.

# ధర్మానికి శ్రీరాముడు ఆదర్శం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్.





కర్నూల్ ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ : ధర్మానికి శ్రీరాముడు ఆదర్శంగా నిలిచి, సత్యం, న్యాయం, నీతి మార్గాలను సమాజానికి చూపించిన ఆయన చరితం నేటి సమాజానికీ మార్గదర్శకంగా నిలుస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పాతబస్తీ తెలుగు వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన శోభాయాత్రను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముని ఆచరణలోని ధర్మం, సహనం, కర్తవ్యనిబద్ధత ప్రతి ఒక్కరూ జీవితంలో అవలంబించాల్సిన విలువలని పేర్కొన్నారు. కుటుంబ, సామాజిక జీవనంలో నైతిక విలువలు పెంపొందినప్పుడే సమాజం శాంతి, అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. పండుగలు కేవలం ఆనందోత్సవాలకే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే అవకాశాలుగా భావించాలని సూచించారు. శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో నిర్వహించడం ద్వారా సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష, మాజీ కార్పొరేటర్ రంగస్వామి, కైప పద్మలత, నాయకులు ప్రతాప్ రెడ్డి, హనుమంతు, అనిల్, నవీన్, నిర్వాహకులు భార్గవ్, ప్రేమ్, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం


### కోమటికుంట బ్రాంచ్ పోస్టుమాస్టర్ పరమేష్



నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : ఆర్థిక వ్యవహారాలపై ప్రజలకు సరైన అవగాహన ఉండటం ఎంతో ముఖ్యమని కోమటికుంట బ్రాంచ్ పోస్టుమాస్టర్ పరమేష్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల ఆధ్వర్యంలో శుక్రవారం కోమటికుంటలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పొదుపు, పెట్టుబడులు, బ్యాంకింగ్ సేవలపై పూర్తి సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పోస్టాఫీస్ సేవలు, బ్యాంకింగ్ సదుపాయాలు సక్రమంగా వినియోగించుకుంటే ఆర్థికంగా ముందుకు వెళ్లవచ్చని సూచించారు. మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఇటీవల పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, తగినంత నీరు తాగాలని, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### ఎదురుపాడు లో నేడు రథోత్సవం





కొత్తపల్లి మార్చి 27 యువతరం న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకొన్నారు. మండలంలోని కొత్తపల్లి, ఎదురుపాడు జడ్డువారిపల్లె ఎర్రమఠం, ముసలిమడుగు, శివపురం,దుద్యాల, గువ్వలకుంట్ల, వీరాపురం గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు భక్తితో శ్రీరామనవమి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఎదురుపాడు గ్రామంలో రామలయంలో పురోహితులు హరికృష్ణ, రాముల ఆధ్వర్యంలో, కొత్తపల్లిలోని ఆంజనేయ స్వామి దేవస్థానం. శ్రీసీతారామ లక్ష్మణ ఆలయంలో పురోహితులు లక్ష్మీనరసయ్య శర్మ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అలరించాయి. ఉత్సవమూర్తులకు గణపతిపూజ, అభిషేకాలు, కుంకుమార్చన, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ కార్యక్రమంతో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తుల సమక్షంలో భాజా భజంత్రీల మధ్య కన్నుల పండుగగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...!!!


















శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని కుటుంబ సభ్యులు.

కర్నూలు ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ : సీతారామాపురంలో శ్రీశ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. శుక్రవారం నంద్యాల జిల్లాలోని అవుకు మండలం సీతారామపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించిన కాటసాని దంపతులు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి మరియు విజయ మోహన్ రెడ్డి దంపతులు, అనంతరం సీతారాముల చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో గణపతినాయన మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు సరైనది కాదు నీ పద్ధతి మార్చుకో

### డోన్ డి.ఎస్.పి సీఐ లపై లాయర్ కృష్ణ ప్రసాద్ చేసిన ఆరోపణలపై మండిపడ్డ......కూటమి నాయకులు



(డోన్ ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్) : డోన్ నియోజకవర్గంలో గంజాయి,మట్కా,అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపుతూ లా అండ్ ఆర్డర్ విషయంలో పార్టీలకు అతీతంగా పోలీసు వ్యవస్థ పని చేస్తుంటే డోన్ పట్టణానికి చెందిన అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు,సీఐ ఇంతియాజ్ భాషా పై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఏకవచనంతో మర్యాద లేకుండా మాట్లాడుతున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై కూడా తన నోటికి వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదని తనకు అనుకూలంగా ఉంటే అధికారులు మంచి వాళ్ళని తన మాట వినకుంటే ఆఫీసర్లు చెడ్డోడు అనేలా ప్రవర్తిస్తున్న అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ తన ప్రవర్తన మార్చుకొని మంచి ప్రవర్తనతో ప్రవర్తించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలమోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ,డోన్ మండలం బిజెపి అధ్యక్షుడు బొంకూరి రవికుమార్,రైతు నాగేష్,జనసేన నాయకుడు మౌలాలి శుక్రవారం మీడియా ద్వారా తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన అడ్వకేట్ కృష్ణా ప్రసాద్ పొల్యూషన్ కు భంగం కలిగిస్తూ ఒక ఫ్యాక్టరీని నిర్మించుకొని ఆ ఫ్యాక్టరీ పక్కన ఉన్న రైతులపై కక్ష కట్టి బెదిరిస్తూ నిత్యం వారిని వారి పొలాల్లోకి రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడాని పట్టణ పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేస్తే దానిపై విచారణ జరిపి డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ పై న్యాయపరమైన కేసును నమోదు చేస్తే నేడు అది మనసులో పెట్టుకొని మీడియా ద్వారా డోన్ డిఎస్పి శ్రీనివాసులు,సిఐ ఇంతియాజ్ భాషా పై ఏకపద జాలంతో మర్యాద లేకుండా నేను తప్పు చెసింటే డోన్ డి.ఎస్.పి,సీఐ నాపై ఏదైనా కేసు పెట్టి శిక్షించాలంటూ ఒక అడ్వకేట్ లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించాల్సిన లాయర్ నేడు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని డోన్ బార్ కమిటీలో దాదాపుగా 175 మంది అడ్వకేట్లు ఉన్నారని మొన్న జరిగిన స్టేట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కృష్ణ ప్రసాద్ కు 8 ఓట్లు వచ్చాయంటే ఆయనకు బార్ కమిటీలో స్థానం ఎక్కడుందో అర్థమవుతుందని డోన్ కోర్టులో అడ్వకేట్లు ఎంతోమంది సీనియర్లు ఉన్నారని ఏ ఒక్క అడ్వకేట్ కు పోలీస్ డిపార్ట్మెంట్ తో వారి క్లైంట్లతో ఎటువంటి విభేదాలు లేవని తన పని ఎవరైనా వినకుంటే వారిపై ప్రైవేట్ కేసులు వేయడం ఎంతవరకు న్యాయమని అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై కూడా తప్పుడు మాటలతో అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ సంబోధిస్తున్నాడాని ఇలాంటి అడ్వకేట్ని డోన్ బార్ అసోసియేషన్ తక్షణం బార్ అసోసియేషన్ కమిటీ నుండి తొలగించాలని ఎవరైనా బాధితుడు కృష్ణ ప్రసాద్ పై బార్ కమిటీకి ఫిర్యాదు చేసినట్లయితే ఆయనపై బార్ కమిటీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలా జరిగినట్లయితే డోన్ బార్ కమిటీ నుండి సస్పెండ్ అయిన తొలి వ్యక్తి కృష్ణ ప్రసాద్ అవుతాడని అలా జరగకుండా ఉండాలంటే ఆయన ప్రవర్తనను తక్షణమే మార్చుకోవడం ఎంతో ముఖ్యమని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డోన్ నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ విషయంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పార్టీలకు అతీతంగా పోలీసులకు సేవ కల్పించడంలో పోలీస్ డిపార్ట్మెంట్ కు స్వేచ్ఛను కల్పిస్తే నేడు గంజాయి మటక ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ వ్యవస్థ డోన్ నియోజకవర్గంలో పనిచేస్తుందని దీనిని డోన్ నియోజకవర్గ ప్రజలంతా పోలీస్ వ్యవస్థను హర్షిస్తున్నారని. కానీ అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ తన సౌలభ్యం కోసం లా అండ్ ఆర్డర్ ను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఇకనైనా న్యాయవృత్తిలో ఉన్న కృష్ణ ప్రసాద్ తన ప్రవర్తనను మార్చుకొని మంచి ప్రవర్తనతో ప్రవర్తిస్తే బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీకి చెందిన జన సైనికులుమౌలాలి,వీరయ్య,దస్తగిరి,డోన్ పట్టణానికి చెందిన జన సైనికులు దాదర్ భా,రంజిత్,రాఘవ,రైతు నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా









కర్నూలు ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ :విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు.**

అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన.**

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు.**

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



దాసరి మోహన్, ఆలయ అధ్యక్షులు.








కర్నూలు ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ :కర్నూలు నగరం, కల్లూరు అర్బన్, 32వ వార్డ్, ముజఫర్ నగర్, శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్, సభ్యులు వడ్డె ఆంజనేయులు, కోశాధికారి వి.విజయ్ కుమార్,వడ్డె చంద్ర,వడ్డె నరసిం హులు, వడ్డె కృష్ణ, నాగిరెడ్డిల సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ క మిటీ అధ్యక్షులు దాసరి మోహన్ మాట్లాడుతూ.. దాతలు బి.ఆర్.రెడ్డి కాలనికి చెందిన వీర గోత్రం, శంకరప్ప, హైమావతి, రాజశేఖ ర్, సరిత, నాగేం ద్ర, చాముండేశ్వరి, తెజేశ్వర్, రామసాయి, భువనేశ్వర్లు, అదే విదంగా శివశంకర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, మధుసూ దన్ రెడ్డి, అరుణోదయ సప్లయర్స్ శ్రీనివాసులు, ఇతర దాతల సహకారంతో ఆల యంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ పూజారి వీరుపాక్షయ్య ద్వారా శ్రీ సీతా రాముల వివాహ మహోత్సవం జరిపించడం జరిగిందని అన్నారు. అదేవిదంగా అన్నదానం, సాయంత్రం స్వా మి వార్లకు భజన, భక్త బృందం వారితో పల్లకి సేవా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ హాజరత్ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





కర్నూల్ ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ :పాణ్యం మండలం, యస్. కొట్టాల గ్రామ వైయస్సార్సీపి నాయకులు అమర్నాథ్ రెడ్డి ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీ హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం వృషభ రాజుల పోటీలను ప్రారంభించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి.

**కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ....**

వ్యవసాయానికి జీవనాధారమైన వృషభ రాజాలు రైతుల శ్రమకు, సంస్కృతికి చిహ్నాలని ఆయన అన్నారు. వ్యవసాయ కుటుంబంలో పశువుల పోషణ వాటిని రక్షించడం రైతుల జీవితంలో ముఖ్యమైన భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా ట్రెజరీ సుమంత్ రెడ్డి , కొండజుటూరు సర్పంచ్ సుజిత్ రెడ్డి, గోరుకల్లు సర్పంచ్ హుస్సేన్ భాష నాయకులు డాల్సా, మహబూబ్ బాషా , హుస్సేన్ భాష , గోరుకల్లు వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర శ్రామికుడు నల్లా నరసింహ మూర్తికి సన్మానం





అమలాపురం ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్:నాలుగు దశాబ్దాలుగా తెలుగు తల్లికి సాహితీ సేవలు చేస్తున్న అక్షర శ్రామికుడు ,సాహిత్య యోధుడు నల్లా నరసింహమూర్తి అని కోనసీమ రచయితల సంఘం అధ్యక్షుడు సాహితీ వేత్త బి.వి.వి. సత్యనారాయణ అన్నారు. అమలాపురం గాంధీ బజార్లో గల ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం హాల్లో గురువారం రాత్రి కోనసీమ రచయితల సంఘం, ఎస్.కె ఓల్డ్ ఏజ్ హోమ్, ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల మహా సంఘటన్ , నడిపూడి వాకర్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం పొందిన ప్రముఖ సాహితీవేత్త నల్ల నరసింహమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నడిపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బి.వి.వి సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. ఎస్కే ఓల్డ్ ఏజ్ హోమ్, వికలాంగుల వృద్ధుల ఆశ్రమం ఫౌండర్ చైర్మెన్ ఎస్ .కె.సూర్యకళ పురస్కార గ్రహీత నల్లా నరసింహమూర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా సూర్య కళ మాట్లాడుతూ నరసింహమూర్తి సేవలు తెలుగు సాహిత్యానికి అద్భుతమైన ఆభరణం అని ఆయన కలం కేవలం పదాలను రాయలేదని పదునైన భావాలను వెలిగించి అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యంతో సమాజాన్ని మేల్కొపి అక్షర పరిమళాన్ని వెదజల్లా రని ఆమె అన్నారు. తెలుగు భాషకు ఇటువంటి కవులు ఎంత అవసరమని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల మహా సంఘటన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్ మాట్లాడుతూ నరసింహమూర్తి అక్షర శ్రామికుడిగా సేవకుడిగా తెలుగు కవిత్వానికి , నడక సాహిత్యానికి ఎంతో సేవ చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కె .ఆనంద్, కొమ్మల పట్టాభిరామారావు, పోలిశెట్టి సత్యనారాయణమూర్తి పాల్గొని కవిని అభినందించారు.

## శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

కర్నూల్ ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్ :కల్లూరు అర్బన్ 41 వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారాముల పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పాల్గొని భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సీతారాముల చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీరాముని ప్రార్థించానని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సీతారాముల కళ్యాణం మహోత్సవ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 41 వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## రాతిదూలం పోటీలలో విజయం సాధించిన...

### ఎడ్ల జట్ల కు ఎంపీపీ దంపతులు బహుమతి...

ప్యాపీలి,తుగ్గలి మార్చి 27(యువతరం న్యూస్): శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్యాపిలి మండలం ఎస్ రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రాతి దూలము పోటీలలో విజయం సాధించిన ఎద్దుల బండలాగుడు పోటీలలో విజయం సాధించిన ఎడ్ల జతకు తుగ్గలి మండల పరిషత్ అధ్యక్షులు గౌరవ సలహాదారు ఆర్.హనుమంతు, ఎంపీపీ రామాంజనమ్మ దంపతులు ఈ పోటీలలో (రూ. 20,000/-) దాతగా తమ సహకారాన్ని అందించడం జరిగింది. గ్రామ ఉత్సవాల్లో భాగంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గౌరవ సలహాదారు రాచ పోటీ హనుమంతు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పండుగకు రాతిదూలం పోటీలను ఏర్పాటు చేయడం హర్షించ పెద్ద విషయం అన్నారు. గతంలో రాతి దూలము పోటీలను చూడడానికి వేరే ప్రాంతాలకు వెళ్లే వారమని అయితే ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి గ్రామంలో ఈ పోటీలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.



## అమలాపురంలో వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పానకం వితరణ




అమలాపురం ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్: వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వాసవి జాగృతి క్లబ్ వారిచే అమలాపురం పట్టణంలోని హై స్కూల్ సెంటర్ నందు సీతారామ కంప్యూటర్ దగ్గర, మరియు వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పానకం వితరణ జరిగింది .వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ సభ్యులు మరియు వాసవి జాగృతి క్లబ్ సభ్యులు అందరూ ఈ వితరణ లో పాల్గొన్నారు.

## చంపకుండానే 24 గంటల్లో ఎలుకలను తరిమికొట్టే సీక్రెట్.. తెలిస్తే షాక్ అవుతారు!



ఎలుకలు ఇంట్లో ఉంటే అవి చేసే చిలిపి పనులు, వాటి వల్ల కలిగే నష్టాలు చాలా ఇబ్బందిగా ఉంటాయి. ఇంట్లో ఉన్న ముఖ్యమైన పేపర్లు, బట్టలు వంటివి వాటి వల్ల పాడవుతుంటాయి. వాటిని చంపడానికి మందులు పెట్టడం చాలామందికి ఇష్టం ఉండదు. అలాంటి వారికి ఒక ఆయుర్వేద చిట్కా ఎంతో ఉపయోగపడుతుంది. ఎలుకలను చంపకుండానే ఇంట్లో నుంచి తరిమికొట్టే ఆ సులభ మార్గం ఏమిటో తెలుసుకుందాం. ఇళ్లలో ఎలుకల బెడద సర్వసాధారణం. ఎలుకలు గణేశుని వాహనంగా భావించడం వల్ల చాలామంది వాటిని చంపడానికి ఇష్టపడరు. అలాంటి వారికి ఎలుకలను చంపకుండానే ఇంటి నుండి తరిమికొట్టే ఒక ఆయుర్వేద పద్ధతి ఉంది. నిజానికి, ప్రముఖ గురువు ప్రభు రవి బాబా యూట్యూబ్ లో ఒక ఆయుర్వేద పద్ధతిని పంచుకున్నారు. దాని ప్రకారం 24 గంటలలోపు ఎలుకలు ఇంట్లో లేకుండా పోతాయని ఆయన పేర్కొన్నారు. ఈ చిట్కా ప్రభావవంతంగా ఉండటమే కాకుండా చాలా సులభం, చవకైనది. దీనికి ప్రత్యేకంగా ఏమీ కొనాల్సిన అవసరం లేదు. కావాల్సినవి: ప్రభు రవి బాబా చెప్పిన పద్ధతికి కేవలం రెండు వస్తువులు కావాలి: ఒక పెద్ద బిర్యానీ ఆకు నెయ్యిజి నెయ్యి ఎలుకలను ఆకర్షిస్తుంది. బిర్యానీ ఆకు వాటికి ఇబ్బందిని కలిగిస్తుంది. ఈ పద్ధతి ఎలుకలను ఇంట్లో నుంచి బయటికి పంపిస్తుంది. ఉపయోగించే విధానంమొదట, ఒక పెద్ద బిర్యానీ ఆకును ఏడు చిన్న ముక్కలుగా విరగ్గొట్టాలి.

## కోడుమూరులో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





కోడుమూరు మార్చి 27 యువతరం న్యూస్ : కోడుమూరు పట్టణంలో శ్రీరాములవారి దేవస్థానంలో శుక్రవారం నాడు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆలయంలో సీతారాముల కళ్యాణం ను అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో వేద పండితులు ఆశీర్వచనాల నడుము జరిగింది. కళ్యాణ మహోత్సవమును ఆద్యంతం భక్తులు కన్నుల పండుగగా వీక్షించారు. ఈ వివాహ వేడుకకు కోడుమూరు పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో విచ్చేశారు. భక్తుల జయ జయ ధ్వనాల నడుమ శ్రీరామచంద్రుని వివాహమును వేద పండితులు జరిపించారు. పలువురు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు శ్రీరాముల వారి దేవస్థానం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు ప్రముఖులు వివాహ వేడుకలో పాల్గొన్నారు. సాయంకాలం సీతారాముల విగ్రహాలను కోడుమూరు పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

## టిడిపి నాయకుడు ఎర్రిస్వామి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...




బుక్కరాయసముద్రం మార్చి 27 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో టిడిపి యువ నాయకుడు ఎర్రిస్వామి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సేవే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ముని, ఎర్రి స్వామి, సాకే మునీంద్ర, సురేష్, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో శ్రీరామనవమి స్పెషల్ ఘనంగా రాములవారి విగ్రహ ఊరేగింపు..




బుక్కరాయసముద్రం మార్చి 27 యువతరం న్యూస్ :-అంగరంగ వైభవంగా వెంకటాపురం గ్రామంలో శ్రీరామనవమి స్పెషల్ గ్రామంలోని శ్రీరామాలయం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, అనంతరం భక్తుల మధ్య రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీరాముడు, సీతమ్మవారి విగ్రహాలను అలంకరించిన రథంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో సేవలు అందించారు. మహిళలు మంగళహారతులు పట్టి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడింది.

## తుగ్గలిలో ఘనంగా శ్రీరామనవమి రథోత్సవం......




తుగ్గలి మార్చ్ 27 (యువతరం న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలిలో శుక్రవారం సాయంత్రం రథోత్సవం ఘనంగా జరిగింది. తుగ్గలి లో ఉదయం దివంగత నేత ప్రతాపరెడ్డి ఇంటి నుండి కలశంతో ఊరేగింపు ద్వారా శివాలయానికి చేరుకొని స్వామివారికి సమర్పించారు. అదేవిధంగా వీఆర్వో కృష్ణారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవం కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నము నాగేంద్ర ఆధ్వర్యంలో స్వామివారికి వస్త్రాలను ఊరేగింపు ద్వారా దేవాలయానికి చేరుకొని సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం బిజెపి నాయకులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపు ద్వారా దేవాలయానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి తెడ్లను రాంబాబు, ప్రభాకర్ వారి కుటుంబం నుండి తీసుకొని రావడం జరిగింది. సాయంత్రము రథోత్సవాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవానికి పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాం కుమార్ హాజరయ్యారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ ఆధ్వర్యంలో తుగ్గలి ఎస్ ఐ నరేష్, జొన్నగిరి ఎస్ ఐ మల్లికార్జున బంధాబస్తు నిర్వహించారు.

# ఈ సీజన్‌లో ఎక్కువగా లభించే ఈ దుంపలను అసలు విడిచిపెట్టకండి.. ఎన్నో లాభాలు పొందవచ్చు..!



కూరగాయలు, ఆకుకూరలు సాధారణంగా మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ కొన్ని రకాల కూరగాయలు మాత్రం కొన్ని సీజన్లలోనే లభిస్తాయి. అలాంటి వాటిల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. వీటినే కొన్ని ప్రాంతాల్లు కంద గడ్డలు అని కూడా పిలుస్తారు. ఇవి చలికాలంలో ఎక్కువగా మనకు అందుబాటులో ఉంటాయి. అయితే పేరుకు దుంపలే కానీ ఇతర దుంపల కన్నా ఇవి చాలా భిన్నంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇతర దుంపలతో పోలిస్తే పోషకాల శాతం వీటిల్లో ఎక్కువగా ఉంటుంది. కనుక ఇతర దుంపల కన్నా ఇవి మనకు ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ సీజన్‌లో లభించే చిలగడదుంపలను తరచూ తింటుంటే అనేక పోషకాలు లభిస్తాయి. ఈ దుంపలను తినడం వల్ల మనం అనేక విధాలుగా లాభాలు పొందవచ్చు.

**కంటి చూపు మెరుగు పడేందుకు..**

చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతుంది. మన శరీరంలో ఇది విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. విటమిన్ ఎ వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల శరీర భాగాల్లో వచ్చే మంటలను తగ్గించుకోవచ్చు. వీటిని తింటే విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి.


**శ్వాసకోశ వ్యవస్థకు..**

చిలగడదుంపలను తినడం వల్ల శరీరంలో ఉండే కఫం కరిగిపోతుంది. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. బ్రాంకైటిస్ ఉన్నవారు ఈ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఈ దుంపల్లో అధికంగా ఉండే బీటా కెరోటిన్, మెగ్నిషియం, బి విటమిన్లు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**అధిక బరువు తగ్గేందుకు..**

ఈ దుంపల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్న వారు చిలగడదుంపలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఇక దుంపలు అయినప్పటికీ వీటిని తింటే షుగర్ లెవల్స్ ఏమాత్రం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సైతం నిరభ్యంతరంగా ఈ దుంపలను తినవచ్చు. ఇలా ఈ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఆస్తమా ఉందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి.. ఉపశమనం లభిస్తుంది..!



చలికాలంలో లేదా ఇతర సమయాల్లో వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యల బారిన పడుతుంటారు. అయితే ఇవి సహజంగా వచ్చేవే. కానీ ఆస్తమా ఉన్న వారికి మాత్రం సీజన్లు మారినప్పుడు లేదా చల్లని వాతావరణం ఉన్నప్పుడు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుంది. ఆస్తమాతో అల్లాడిపోతారు. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. అలాగే ఆహారం విషయంలోనూ అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల సమస్య నుంచి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. ఊపిరి సరిగ్గా పీల్చుకోగలుగుతారు.

**పసుపు..**

ఆస్తమా ఉన్నవారికి పసుపు ఎంతో మేలు చేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్తమా నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అందుకుగాను రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపును కలుపుకుని తాగాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఆహారం విషయానికి వస్తే ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు సి, డి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కూడా ఆస్తమా ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకుంటే శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారి ఊపిరి సరిగ్గా తీసుకోగలుగుతారు. ఇందుకు గాను నారింజ, నిమ్మ, కివీ, ఆలుగడ్డలు, పాలు, చేపలు, గుడ్లు, లివర్, జున్ను, తృణ ధాన్యాలు, సిట్రస్ పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది.

**అల్లం..**

ఆస్తమా ఉన్నవారు టీ, కాఫీలను తరచూ తాగుతుండాలి. చక్కెర లేకుండా బ్లాక్ టీ లేదా బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే కెఫీన్ ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే శ్వాసనాళాలపై పడే ఒత్తిడి తగ్గిపోతుంది. దీంతో శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. అయితే కెఫీన్‌ను మరీ అధికంగా తీసుకోకూడదు. రోజుకు 3 లేదా కప్పుల టీ లేదా కాఫీ తాగాలి. అంతకు మించి తాగకూడదు. ఇక ఆస్తమాను తగ్గించుకునేందుకు అల్లం కూడా బాగానే పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. శ్వాస నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీని వల్ల శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం రసాన్ని రోజూ రెండు పూటలా పూటకు ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**యూకలిప్టస్ ఆయిల్..**

యూకలిప్టస్ ఆయిల్‌ను వాడుతున్నా కూడా ఆస్తమా లక్షణాలను తగ్గించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయం చేస్తుంది. శ్వాసనాళాల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. కఫం కరిగిపోతుంది. ఒక ఖర్చీఫ్ మీద కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి దాన్ని నిద్రించేటప్పుడు ముక్కుకు దగ్గరగా పెట్టుకోవాలి. లేదా మరుగుతున్న నీటిలో కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి అనంతరం వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా పలు ఆహారాలను తీసుకుంటూ ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఆస్తమా లక్షణాలను చాలా వరకు తగ్గించుకుని ఉపశమనం పొందవచ్చు.

# తెలంగాణ ఆర్థిక చోదకశక్తి కేసీఆర్



2014లో తెలంగాణ ఏర్పడ్డ నాడు వ్యవసాయం సంక్షోభంలో ఉన్నది. పవర్ హాలీడేలపై పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యమిస్తున్నాయి. కరెంట్ కష్టాలతో రాష్ట్రం మొత్తం చీకటిలో మగ్గుతున్నది. ఉమ్మడి రాజధాని పేరిట హైదరాబాద్‌లో ఆంక్షలు అమలవుతున్నాయి. వలస పాలనలో 60 ఏండ్ల విధ్వంసం తర్వాత ఏది, ఎక్కడ, ఏ స్థితిలో ఉందో స్పష్టత లేని అయోమయ వాతావరణంలో కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైంది. తెలంగాణలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రెండేండ్ల సమయం పట్టవచ్చని, అందరూ సహకరించాలని అంతకుముందు ఎన్నికల సభల్లోనే ప్రజలను కేసీఆర్ కోరారు. ఒకవైపు ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్తు కేంద్రాన్ని ఆంధ్రలో కలపడం, కాళ్లల్లో కట్టెలు పెట్టినట్టు విద్యుత్తు పీపీఏలను చంద్రబాబు రద్దు చేయడం వంటి అనేక సమస్యలు తొలి ప్రభుత్వానికి స్వాగతం పలికాయి. వాటన్నింటిని అధిగమించి రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే కేసీఆర్ విద్యుత్తు సమస్యను తీర్చారు. తద్వారా దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన తొలి రాష్ట్రంగా కీర్తి గడించారు. ఏదైనా సమస్యను పైపైన నామ్ కే వాస్తే అన్నట్టు అర్థం చేసుకుని, చూపే పరిష్కారం తాత్కాలికంగా తీవ్రతను తగ్గించినా దీర్ఘకాలికంగా ఆ సమస్య ఇంకా పెద్దదవుతుంది. కానీ, సమస్య మూలాల్లోకి వెళ్లి, కారణాలను విశ్లేషించి, మూలాల్లోంచి దాన్ని తొలగించేలా పరిష్కారం చూపితే క్రమంగా సమస్య తీవ్రత తగ్గుతుంది. కొంతకాలానికి ఆ సమస్యే కనుమరుగవుతుంది. కేసీఆర్ చేసింది ఇదే. కరెంట్ ఎప్పుడొస్తదని ఎదురుచూసే స్థితి నుంచి కరెంట్ పోతే వార్త అనే స్థాయికి తెలంగాణను తీసుకువచ్చారు కేసీఆర్. కరెంట్ కోసం ఇందిరాపార్కు వద్ద పరిశ్రమల యజమానులు ధర్నా చేసిన రోజుల నుంచి 2023 నాటికి తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు (1,196 యూనిట్లు)ని మించి దాదాపు రెండింతలు (2,166 యూనిట్లు) పెరిగే స్థితికి చేర్చారు. ఈ ఆధునిక యుగంలో విద్యుత్తు ఒక నిత్యావసరం. మౌలిక వసతులతోపాటు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లలో తీసుకొచ్చిన మార్పులు, క్వాలిటీని మెయింటెన్ చేయడం, గత పదేండ్లలో ఈ రంగంలో పెద్ద మొత్తంలో పెట్టిన మూలధన వ్యయంతో తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 25 వేల మెగావాట్లకు చేరుకున్నది. తెలంగాణను పవర్ బ్యాంక్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌దే.

ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయానికి వస్తే, 2014లో రూ.40 వేల కోట్ల రెవెన్యూ ఆదాయంతో సమస్యల వలయంలో మొదలైన తెలంగాణ ప్రయాణం 2023 నాటికి రూ.1.6 లక్షల కోట్ల రెవెన్యూ ఆదాయానికి చేరింది. ఈ దశాబ్ద కాలంలో ఏ రాష్ట్రం కూడా ఇంతటి రెవెన్యూ పెరుగుదలను చూడలేదు. దీని వెనుక కఠోర శ్రమ ఉంది. కేంద్రం మద్దతు లేకుండానే, కేంద్రం పెట్టే ప్రజాకంటక విధానాలను తట్టుకొని, వారిచ్చే తాయిలాల వంటి సబ్సిడీలకు ఆశపడకుండా కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని చూసింది. బలమైన రాష్ట్రాలే బలమైన దేశానికి నాంది అని చెప్పే కేసీఆర్ ఫెడరల్ నినాదాన్ని ముందుగా తన పాలనలో, తన రాష్ట్రంలో అమలుచేసి చూపించారు. ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. గ్రామాల నుంచి మండలాలకు రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు, గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, సమయానికి చెరువులను నింపడం, చేప పిల్లల పంపిణీ, శ్మశానవాటికల నిర్మాణం, చెత్త సేకరణ, హరితహారం, 24 గంటల కరెంట్, చెక్ డ్యాంల నిర్మాణం, రైతు వేదికలు, గురుకుల పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు.. ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి సాధ నాలు. ఇవే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసి రాష్ట్ర రెవెన్యూ పెరుగుదలకు దోహదపడ్డాయి. కాలంతోపాటు అర్బన్ రెవెన్యూ పెరగడం ఎక్కడైనా సహజమే. కానీ, రూరల్‌లో ఈ స్థాయిలో రెవెన్యూ పెరగడమనేది కేవలం తెలంగాణలోనే, కేసీఆర్ పాలనలోనే సాధ్యపడింది. నైపుణ్యం గల మానవ వనరులున్న తెలంగాణలో మన మాంసం అవసరాలను రాష్ట్రంలోనే తీర్చుకోలేమా? ఎందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద స్థాయిలో గొర్రెలను దిగుమతి చేసుకుంటున్నాం? అని కేసీఆర్ ప్రశ్నించుకున్నారు. ఆ ప్రశ్నల నుంచే గొర్రెల పంపిణీ పథకమనే సమాధానం పుట్టింది. ఆ పథకం మూలంగా రాష్ట్రంలో గొర్రెల సంఖ్యతోపాటే ఆయా వర్గాల ఉపాధి, వారి కొనుగోలు శక్తి పెరిగాయి. ఇవి రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డాయి. గొర్రెల పెంపకంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. అత్యధిక తలసరి మాంసం అందుబాటులో ఉన్న రాష్ట్రంగా అవతరించింది. (29.21 కిలోలు/సంవత్సరం).

తెలంగాణ చెరువుల్లో కనుమరుగైన ఎర్ర రొయ్యలు, మంచినీటి చేపలు, చెరువులను ఎల్లప్పుడూ నీటితో నింపడం ద్వారా గ్రామీణ వ్యవస్థకు ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల గురించి కేసీఆర్ సూక్ష్మంగా చర్చించిన సందర్భాలెన్నో. ఒక్కొక్క పని చేస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆయన చేసిన పనులు, తద్వారా గ్రామాల్లో జరిగిన ప్రగతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. జనాభా ఎక్కువ ఉన్నచోట పెరిగిన మౌలిక వసతులు, ఉపాధి, సగటు గ్రామీణ తెలంగాణ కొనుగోలు శక్తే ప్రగతికి సూచికలు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు టైర్-2 నగరాలు, గ్రామాల్లో మూలధన పెట్టుబడిపై ఎక్కువగా దృష్టిసారించింది. అలాగే కేసీఆర్ హయాంలో సంక్షేమం కూడా అభివృద్ధికి దోహదపడే విధంగా సాగింది. సంక్షేమ పథకాలు పొందిన వర్గాల్లో మారిన వారి జీవనశైలి, పెరిగిన ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై ఆశలతో మరింత మెరుగైన వృద్ధి వైపు అడుగులు వేసేలా చేశాయి. పెరిగిన సామాన్యుల జీవన ప్రమాణాలు ఆర్థిక వ్యవస్థకు మరింత దోహదం చేశాయి. ప్రతీ రంగంలోనూ ఉపాధికి కొత్త అవకాశాలు పుట్టుకొచ్చాయి. పింఛన్లు, రైతుబంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపి ణీ, దళిత బంధు, బీసీ బంధు, 24 గంటల కరెం ట్, గ్రామాలకు మ్యాచింగ్ గ్రాంట్లు, రైతు బీమా లాంటి పథకాల ద్వారా నేరుగా గ్రామాల్లోకి డబ్బును పంపించడంతో వలసలు ఆగాయి. వలసల వాపస్‌నూ మనం చూశాం. స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయి. తాము ఉన్నకాడనే ఉపాధి దొరుకుతుందనే ధీమా ప్రజల్లో కలిగింది. ఇలాంటి భరోసా కల్పించడమే కదా ఇంటి పెద్దగా ప్రభుత్వం చేయాల్సిన పని. వ్యవసాయం విషయంలో చెప్పుకోవాలంటే చర్విత చరణమే. మన దగ్గర పంట కొనలేక కేంద్రమే చేతులెత్తేసింది. కేంద్రం మీద ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వమే ధర్నా చేయాల్సినంత పంట పండింది తెలంగాణలో. వలసల జిల్లాలని పేరుపడ్డ పాలమూరు, కరీంనగర్‌లలో పక్క రాష్ట్రాల కూలీలు వచ్చినా ఇంకా డిమాండ్ ఉందంటే వ్యవసాయ రంగంలో ఏ స్థాయిలో ఉపాధి పెరిగిందో అర్థం చేసుకోవాలి. అత్యధిక జనాభా ఆధారపడిన వ్యవసాయాన్ని తొలి ప్రాధాన్యంగా భావించి నీళ్లు, కరెంట్, మార్కెటింగ్‌తో పాటు పెట్టుబడి కోసం రూ.72 వేల కోట్లను రైతుబంధు రూపంలో ఇవ్వడంతో పంట ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధి పెరగడం, వ్యవసాయ ఆధారిత రంగాల్లో ప్రగతితో తెలంగాణలో వచ్చినంత మార్పు.. ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా రాలేదు.

తెలంగాణను ఎంఎస్ స్వామినాథన్ మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి పొగిడింది. దేశం స్ఫూర్తిపొంది రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలను కాపీ కొట్టింది. కేసీఆర్ ప్రభుత్వం ఎంత నిశిత పరిశీలనతో, ప్రగతికాముకంగా పనిచేసిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. కమలనాథులు ఊదరగొట్టే గుజరాత్ మోడల్ నుంచి ఒక్కటంటే ఒక్క పథకాన్నీ దేశం ఈ స్థాయిలో ఆమోదించలేదు. కానీ, అనతికాలంలోనే తెలంగాణ మోడల్ అంటే ఏంటో దేశం చూసింది. దేశాన్ని మనవైపు చూసేలా చేశారు కేసీఆర్. ఆర్థికరంగ నిపుణులు డాక్టర్ జీఆర్ రెడ్డి లాంటి వారి సూచనలు, కేసీఆర్ సూక్ష్మ, దూరదృష్టితో తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ జీవన ప్రమాణాల్లో, మౌలిక సదుపాయాల కల్పనలో, ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపడంలో అద్భుత విజయం సాధించింది. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో అద్భుత ప్రగతిని మనం చూశాం. 2014-2023 మధ్యకాలంలో తెలంగాణ జీఎస్డీపీ రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు చేరింది. ఈ పెరుగుదలను మెట్రో నగరమున్న మరే రాష్ట్రం సాధించలేకపోయింది. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలాగా సాగిన కేసీఆర్ పాలనలో నగరాభివృద్ధితోపాటు గ్రామీణాభివృద్ధి జరగడంతోనే ఇది సాధ్యమైంది. నిజానికి తెలంగాణలో, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో గత పదేండ్లలో జరిగిన పనులు అనేక పరిశోధనలకు కేంద్రంగా మారాయి. 'తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కా దు, వెనుకవేయబడ్డ ప్రాంతం. తెలంగాణ ధనిక రాష్ట్రం, సాంస్కృతిక వైభవమున్న రాష్ట్రం' అని ఉద్యమంలో చెప్పిన ప్రతీ మాటను తన పాలనలో, పనితీరుతో, సాధించిన ఫలితాలతో దేశం ముందు నిరూపించి, తెలంగాణను ఒక అభివృద్ధి మోడల్‌గా ప్రపంచానికి పరిచయం చేశారు కేసీఆర్.

# సుంకాలతో వస్త్ర పరిశ్రమ కుదేలు!



డొనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన సుంకాలు భారతీయ వస్త్ర పరిశ్రమ, ఎగుమతిదారులపై తీవ్రంగా పడింది. తమ ఆదాయం సగానికి పడిపోయినట్టు 34 శాతం వ్యాపార సంస్థలు నివేదించాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్‌ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. భారత వస్త్ర ఎగుమతుల కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మన దేశ మొత్తం వస్త్ర ఎగుమతుల్లో అమెరికా వాటా 10.8 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. భారత వస్త్ర ఎగుమతుల్లో ఇది సుమారు 30 శాతం. భారత ఎగుమతులపై ట్రంప్ సర్కార్ 25 శాతం అదనపు సుంకం, 25 శాతం జరిమానా, మొత్తంగా 50 శాతం సుంకం విధించింది. ఇది మన వస్త్ర ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీసింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో 60 అగ్ర వస్త్ర ఎగుమతిదారులు, పరిశ్రమల సంఘాలతో మాట్లాడి సీఐటీఐ ఈ నివేదికను విడుదల చేసింది. పోటీని తట్టుకుని నిలబడటానికి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్టు 67 శాతం ఎగుమతిదారులు తెలిపారు. ఈ క్రమంలో నష్టాలను భరించాల్సి వస్తున్నదని సీఐటీఐ సెక్రెటరీ జనరల్ చంద్రిమా ఛటర్జీ పేర్కొన్నారు. 'వస్త్ర పరిశ్రమ స్వల్ప మార్జిన్ కలిగిన వ్యాపారం. అయినప్పటికీ, వినియోగదారులను పోగొట్టుకోకుండా ఉండేందుకు చాలా కంపెనీలు డిస్కౌంట్లు ఇస్తూ నష్టాలను భరిస్తున్నాయి. అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఏదైనా ఉపశమనం కలుగుతుందని వస్త్ర పరిశ్రమలు ఆశిస్తున్నాయి' అని ఛటర్జీ పేర్కొన్నారు. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 2.3 శాతం వాటా కలిగిన, 4.5 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలు పెట్టుబడుల ప్రవాహం మందగించడం సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. దానికితోడు సుంకాల ప్రభావంతో అమ్మకాలు తగ్గిపోయి, ఆదాయాలు పడిపోయినట్టు భారతీయ వ్యాపారులు చెప్తున్నారు. అమెరికన్ల నుంచి డిస్కౌంట్ల కోసం అభ్యర్థనలు (30 శాతం), ఆర్డర్లను రద్దు చేయడం లేదా వాయిదా వేయడం (25 శాతం), ఆర్డర్ మొత్తంలో కోత (20 శాతం) తదితర కారణాల వల్ల ఆదాయాలు గణనీయంగా పడిపోయినట్టు పేర్కొంటున్నారు. ఆర్డర్ల మందగమనం కారణంగా గోదాంలలో స్టాక్ పేరుకుపోయి 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ ఎగుమతిదారులు సతమతమవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 2025 సెప్టెంబర్‌లో వస్త్రాల ఎగుమతులు 10.34 శాతం తగ్గడం ఏ మాత్రం ఆశ్చర్యపరచలేదు. తత్ఫలితంగా చాలా మంది ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) తీవ్రమైన మూలధన వ్యయం కొరతను ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు, మూలధన వ్యయం అవసరాలు 30 శాతానికి పైగా పెరిగినట్టు 40 శాతం మంది ఎగుమతిదారులు నివేదించారు. ఇది వస్త్ర రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని నొక్కిచెప్తున్నది.

భారతీయ వస్త్రాలపై అమెరికా సుంకాల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు ఆర్డర్ల రద్దుతోపాటు పోటీతత్వాన్ని తట్టుకునేందుకు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి తక్కువ సుంకం ఉన్న దేశాలతో పోటీపడుతున్నందున పెద్ద, చిన్న పరిశ్రమలు కూడా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నాయి. అంతా స్థిరపడిన తరుణంలో అకస్మాత్తుగా వచ్చిన మార్పు తమ వ్యాపారాలను నాశనం చేసిందని సూరత్‌కు చెందిన జేపీ కాచివాలా కంపెనీ డైరెక్టర్ ధర్మేష్ కాచివాలా ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం పూర్తిగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డాం. యూఎస్ వినియోగదారులు కోరినట్టుగా అధిక నాణ్యతతో కూడిన వస్త్రాలను తయారు చేస్తాం. కాబట్టి, మా పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. సుంకాల నేపథ్యంలో దేశీయ మార్కెట్లపై దృష్టిసారించాలని ఇప్పుడు సలహా ఇస్తున్నారు. కానీ, పోటీ తీవ్రంగా ఉంది. అంతేకాదు, దేశీయ మార్కెట్ లాభదాయకం కాదు' అని ఆయన చెప్పారు. దేశంలోని వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఒక్క సూరత్‌లోనే ఉత్పత్తిలో 30-40 శాతం క్షీణత, రూ.7,200 కోట్లకు పైగా ఆదాయం కోల్పోయినట్టు అంచనా. ఈ నేపథ్యంలో కర్మాగారాలు పనిదినాలను తగ్గించుకుంటున్నాయి. డిమాండ్ పడిపోవడంతో వస్త్ర పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయి. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, ఇది మూణ్నాలుగు నెలల్లో తగ్గిపోతుందని కాచివాలా అంచనా వేశారు. 'మేం ఇతర ఎగుమతి మార్కెట్లను అన్వేషిస్తున్నాం. కానీ, కొత్త మార్కెట్లలో పాగా వేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అమెరికాతో పోలిస్తే యూరోపియన్ మార్కెట్ల పరిమాణం చాలా తక్కువ. గత మూడు నెలలుగా మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు' అని ఆయన చెప్పారు. సుంకాల ప్రభావాన్ని అధిగమించడానికి ఎగుమతిదారులు గల్ఫ్, ఆగ్నేయాసియాలోనూ భారీ డిస్కౌంట్లను అందిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉత్పత్తి స్థావరాలను అన్వేషిస్తున్నారు. యూకేతో భారత్ చేసుకుంటున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. అయితే, అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రస్తుత రుణాల చెల్లింపుపై తాత్కాలికంగా వెసులుబాటు ఇవ్వాలని, మూలధన వ్యయం కోసం పూచీకత్తు లేని రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని వస్త్ర పరిశ్రమలు కోరుతున్నాయి. ముడి పదార్థాల దిగుమతులపై ఉన్న ఆంక్షలు, దిగుమతి సుంకాలను తొలగించాలని అభ్యర్థిస్తున్నాయి. అంతేకాదు, సిబిల్ స్కోర్‌ను ప్రభావితం చేయకుండా రుణాలపై వడ్డీ మినహాయింపులను ఆశిస్తున్నాయి. ప్రభుత్వం ఉపశమన ప్యాకేజీని ప్రకటిస్తే తాత్కాలికంగా ఊపిరి పీల్చుకుంటామని, కార్మికుల ఉపాధిని కాపాడుకోగలమని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.

# జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగింది.. చైనాపై టారిఫ్‌లను తగ్గిస్తున్నా : ట్రంప్



అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యారు. దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చైనాకు ట్రంప్ గుడ్‌న్యూస్ చెప్పారు. చైనాపై విధించిన టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. బుసాన్‌లో దాదాపు రెండు గంటల పాటూ జరిగిన భేటీలో పలు అంశాలపై ఇరువురూ చర్చించారు. ఇక భేటీ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. అనేక అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఈ భేటీలో సోయాబీన్ కొనుగోళ్లను తిరిగి ప్రారంభించడం, అరుదైన ఖనిజాల ఎగుమతికి సంబంధించిన సమస్యలు పరిష్కారమైనట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఓ గొప్ప నేత అని కొనియాడారు. ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని ట్రంప్ వ్యాఖ్యానించారు.


## ప్రజాస్వామ్యం నిలవాలి.. ప్రజలు గెలవాలి!




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. ఇవి కేవలం ఒక నియోజకవర్గ భవిష్యత్తుకే కాదు, మొత్తం తెలంగాణ ప్రజల భవితవ్యానికి పాయింట్ ఆఫ్ నో రిటర్న్. ఒక దిశలో ఆశల దీపాలు ఆరిపోయిన చీకటి, మరో దిశలో వాగ్దానాల మోసం, ఇంకోవైపు భయంతో నిండిన పరిస్థితులు. ఈ మూడు దిక్కుల్లో ప్రజాస్వామ్యం అడుగులు వణుకుతున్న వేళ జూబ్లీహిల్స్ ప్రజలు తీసుకునే నిర్ణయం తెలంగాణ భవిష్యత్తును ముందే రాస్తోంది. 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజల జీవితం ఎటు సాగిందో అందరికీ అర్థమవుతోంది. ప్రభుత్వం మీద ప్రభుత్వానికే నమ్మకం లేని స్థితి వచ్చిందంటే ఈ పాలన ఎంత దారుణంగా ఉందో అర్థమవుతున్నది. ప్రభుత్వం నడుస్తుందో లేదో, అభివృద్ధి ఎక్కడుందో, ఆశావహంగా ఓటేసిన జనాల జీవితాలు ఏమైపోతున్నాయో తెలియడం లేదు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా విమర్శలు దంచికొడుతున్నారు. 'లక్ష కోట్ల అప్పు చేసి ఏం చేస్తున్నారు? మా నియోజకవర్గానికి ఒక్క పైసా ఇవ్వలేమంటున్నారు. ప్రజలు మమ్మల్ని ఎమ్మెల్యేలుగా కూడా చూడటం లేదు'.. స్వయానా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పిన మాటలివి. ఇవి ప్రత్యర్థుల మాటలు కావు, ప్రభుత్వంలో నుంచే బయలుదేరిన నిజాలు. 'నిధుల కోసం ఏకంగా ప్రపంచ బ్యాంకుకే లేఖ రాయాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉంది' అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే చెప్పడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోంది. 'మా ప్రాంతానికి ఒక్క రూపాయి రావడం లేదు. మొత్తం నిధులు ఖమ్మం జిల్లాకే వెళ్తున్నాయ'ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బహిరంగంగానే ఆరోపించడం కాంగ్రెస్ పాలనలోని వివక్షను బయటపెడుతోంది. 'ముఖ్యమంత్రి, మంత్రులు తన నియోజకవర్గానికి న్యాయం చేయడం లేద'ని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. 'కాళేశ్వరం నీళ్లు ముందుగా తమ నియోజకవర్గానికి రావాల'ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ కేకలు వేస్తున్నారు. సొంత ప్రభుత్వంపైనే ఎమ్మెల్యేలకు నమ్మకం లేనప్పుడు ప్రజలు ఎలా నమ్మాలి కంటోన్మెంట్ ఉపఎన్నికలో తగిలిన మోసపూరిత గాయం ఇప్పటికీ రక్తమోడుతూనే ఉంది. అక్కడి ప్రజలు చెప్తున్న మాట ఒక్కటే.. 'మమ్మల్ని పూర్తిగా మోసం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు మీరూ మాలాగా మోసపోకండి' అని.

అదే మాయా రాజ్యం, అదే మోసం, అదే పాత ముఖాలు ఇప్పుడు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నాయి. ఇది కేవలం ఓటు కాదు, భవిష్యత్తు కోసం తెలంగాణ సలుపుతున్న పోరు. అభివృద్ధిని ఆపేసి, ప్రజలను భయపెట్టి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం. ఇది ఏ పాలనలోనూ చూడని దృశ్యం. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మీడియా ముందే ఒకరితో ఒకరు గొడవలు పెట్టుకునే మంత్రులున్న ప్రభుత్వం వల్ల ప్రజలకు ఉపయోగం ఏమిటి? పొన్నం, కొండా సురేఖ, జూపల్లి, పొంగులేటి, అడ్లూరి.. అందరిదీ వేర్వేరు రాజకీయం, వేర్వేరు లాబీలు. కానీ, లక్ష్యం ఒక్కటే అదే కమీషన్. మొత్తం ప్రభుత్వం అయోమయంలో ఉండగా, ప్రజల జీవితాలు అగాధంలో కూరుకుపోతున్నాయి. తెలంగాణకు అభివృద్ధి దిశను చూపిన పథకాలు నిలిపివేసి, ఉపాధి అవకాశాలకు గండికొట్టి విద్యార్థులు, యువత ఆశల్ని ఛిద్రం చేస్తున్న ఈ ప్రభుత్వం తెలంగాణను నాశనం చేసే దిశగా నడుస్తోంది. అదీ కేవలం స్వార్థపూరిత రాజకీయాల కోసం. 'మేం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తే మా ప్రాంతం టార్గెట్ అవుతుందా?' అని జూబ్లీహిల్స్ ప్రజల్లో భయముండటం సహజమే. కానీ ఇది భయపడాల్సిన సమయం కాదు, భయాన్ని ఓడించాల్సిన సమయం. జూబ్లీహిల్స్ ఓటర్లారా.. మీ ఓటు తెలంగాణకు శ్వాస, మీ ఓటు అహంకార పాలనకు చెక్, మీ ఓటు ప్రజాస్వామ్యాన్ని రక్షించే శక్తి. తెలంగాణ ప్రజలను ఇంతలా చిన్నచూపు చూసిన ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేదు. తమ ఎమ్మెల్యేలనే ఇంతగా అణగదొక్కిన పాలన తెలంగాణ చరిత్రలో లేదు. ఇంకా మౌనంగా ఉండటం అంటే మోసానికి మద్దతివ్వడం, అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమే. జూబ్లీహిల్స్ గెలుపు అంటే తెలంగాణ గెలుపు. జూబ్లీహిల్స్ తీర్పు అంటే తెలంగాణకు కొత్త దిశ. ఈ ఎన్నికల్లో మీ ఓటు ప్రజాస్వామ్యం మళ్లీ పుట్టాలన్న ఆకాంక్ష.. నమ్మకం తిరిగి రావాలన్న ఆశ.. భవిష్యత్తు బాగు కావాలన్న సంకల్పం. ఇది రేపటి తెలంగాణ కోసం, మన పిల్లల నవ్వుల కోసం, అభివృద్ధి మళ్లీ పుంజుకోవడం కోసం. ఈసారి మీ తీర్పు చరిత్రను మార్చాలి. కాంగ్రెస్ పోతేనే తెలంగాణ భవిష్యత్తు బాగుంటుంది. ఇప్పుడే, ఇక్కడే జూబ్లీహిల్స్ నుంచే ఆ ప్రారంభం కావాలి! మీ ఓటు తెలంగాణ డెస్టినీని రాస్తుంది. మీ ధైర్యం తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అభివృద్ధి మార్గం మళ్లీ మొదలవ్వాలి. ప్రజల సమ్మతి గెలవాలి. ప్రజాస్వామ్యాన్ని పునఃస్థాపించాలి.

## ఈ చిట్కాలను పాటిస్తే.. శిరోజాలకు సంబంధించిన అన్ని సమస్యలను తొలగించుకోవచ్చు..!



శిరోజాల సమస్యలు అనేవి సహజంగానే అందరికీ తరచూ వస్తూనే ఉంటాయి. ఈ సమస్యలు కొందరికి ఎల్లకాలం ఉంటాయి. జుట్టు రాలిపోవడం, బలహీనంగా మారి చిట్లడం, చుండ్రు, తలలో దురద, జుట్టు తెల్లగా మారడం వంటి అనేక సమస్యలు చాలా మందికి ఉంటాయి. వీటి నుంచి బయట పడేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలను సైతం తీసుకుంటుంటారు. అయితే ఈ సమస్యలకు గాను డబ్బు ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. మన ఇంట్లో పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఆయా పదార్థాలతో పలు ఇంటి చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. దీంతో జుట్టుకు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోతాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### ఈ ఆహారాలను తీసుకోవాలి..

కరివేపాకులను నీడలో ఎండబెట్టి పొడి చేయాలి. ప్రతి రోజు గ్లాసు మజ్జిగలో ఒక టీస్పూన్ కరివేపాకుల పొడి కలిపి తీసుకోవాలి. దీని వల్ల శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి. దృఢంగా ఉంటాయి. అలాగే రోజుకు ఒకటి లేదా రెండు అరటి పండ్లు తింటుండాలి. వాటిల్లో ఉండే పోషకాలు శిరోజాలను దృఢంగా మారుస్తాయి. ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగేందుకు గాను గుడ్లు, పాలు, పండ్లు, చేపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. విటమిన్లు ఎ, డి, ఇ ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మొలకెత్తిన శనగలు, పెసలు, పల్లీలను రోజూ తినాలి. గోధుమలు, నువ్వులను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే జుట్ట బలంగా మారుతుంది. శిరోజాలు రాలిపోకుండా ఉంటాయి. జుట్టు ఒత్తుగా పెరిగి ఆరోగ్యంగా ఉంటుంది.

### ఈ చిట్కాలను పాటించాలి..

అవిసెనూనెలో తగినంత నిమ్మరసం కలిపి జుట్టుకు రాసి తరువాత రోజు తలస్నానం చేయాలి. దీని వల్ల శిరోజాలు మృదువుగా, కాంతివంతంగా మారుతాయి. అలాగే కొబ్బరినూనెలో తమలపాకు రసం కలిపి తలకు బాగా మర్దనా చేయాలి. దీనివల్ల రక్త ప్రసరణ బాగా పెరుగుతుంది. జుట్టు కుదుళు దృఢంగా మారుతాయి. గుడ్డుసొనలో ఒక టీస్పూన్ నిమ్మరసం, కొద్దిగా కొబ్బరినూనె కలిపి తలకు బాగా రాయాలి. ఒక గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. దీంతో జుట్టు ప్రకాశవంతంగా మారుతుంది. కుంకుడుకాయ పొడిలో గుమ్మడి కాయ విత్తనాల చూర్ణం, శీకాయ పొడి కలిపి జుట్టుకు బాగా రాయాలి. తరువాత కొంత సేపు ఆగి తలస్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు మృదువుగా మారుతాయి. పెసరపిండి, మెంతి పిండిని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని తలకు రుద్ది తరువాత కొంత సేపటికి తలస్నానం చేయాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది.

### ఇవి కూడా ముఖ్యమే..

గుంటగలగరాకును కొబ్బరినూనెలో బాగా వేయించాలి. తరువాత ఆ నూనెను తలకు రాయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు నల్లబడుతాయి. జాజిపూలు, మందారం పువ్వులను సమపాళ్లలో తీసుకుని కషాయం కాచి దాంట్లో తగినంత కొబ్బరినూనె కలిపి మరిగించాలి. చల్లారాక ఆ నూనెతో తలకు బాగా మర్దనా చేయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. కుంకుమ పువ్వును నీళ్లలో బాగా మరిగించాలి. చల్లారాక శిరోజాలకు మర్దనా చేసి కొద్ది సేపటి తరువాత నీళ్లతో తడిపితే జుట్టు ఎరుపు రంగులోకి మారుతుంది. సహజసిద్ధంగా జుట్టుకు ఈ విధంగా రంగు మార్చవచ్చు. అలాగే కప్పు మెత్తగా చేసిన గోరింట, టీస్పూన్ చొప్పున గుంటగలగరాకు, నీలి ఆకుల పొడి, మెంతి పొడి కలిపి హెన్నాలా పెట్టుకోవాలి. గంటయ్యాక స్నానం చేస్తే జుట్టుకు నల్లని రంగు వస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటించడం వల్ల శిరోజాలకు సంబంధించిన అన్ని సమస్యలను తొలగించుకోవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

## తెలంగాణ ఆశ, శ్వాస బీఆర్ఎస్!




'విశ్వాన్ని ధరించియున్న విశిష్ట శక్తి ధర్మం. అందువల్ల ధర్మాన్ని రక్షించుకుంటే, అది సమాజాన్ని, విశ్వాన్ని విచ్ఛిన్నం కాకుండా రక్షిస్తుంది!'– 'దేహాన్ని ధరించియున్న విశిష్ట కవచం చర్మం! చర్మాన్ని కాపాడుకుంటే, అది దేహాన్ని ఛిద్రం కాకుండా కాపాడుతుంది!' ఇది సార్వత్రిక సత్యం. అలాగే 'తెలంగాణను ధరించియున్న ఆత్మీయ పార్టీ బీఆర్ఎస్. కాబట్టి, బీఆర్ఎస్‌ను బలపరిస్తే, అది తెలంగాణను బలోపేతం చేస్తుంది!' ఇది చారిత్రక సత్యమంటున్నారు రాజకీయ పరిశీలకులు. బీఆర్ఎస్ హయాంలో శుక్ల పక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ, రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ పాలనలో కృష్ణ పక్ష చంద్రునిలా నానాటికీ దిగజారడాన్ని పరస్పరం చెప్పుకుంటూ వాపోతున్నారు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా ఓటర్లు. నాడు 'కూలీ మీడియా' ద్వారా బీఆర్ఎస్‌పై విసిరిన గోబెల్స్ అభాండాలకు, అబద్ధాల వాగ్దాన కర్ణుడు రేవంత్ హామీలకు, ఊకదంపుడు ఉపన్యాసాలకు భ్రమించి, తల్లి వంటి బీఆర్ఎస్‌ను వదిలి ఎండమావి లాంటి కాంగ్రెస్ వెంటపడి దాహార్తులం అయ్యామంటూ పశ్చాత్తాప పడుతున్నారు వివిధ వర్గాల ప్రజలు. అంతేకాదు, తెలంగాణ ఆవిర్భావం నుంచి అనన్య సామాన్యమైన కేసీఆర్ కృషి గురించి చెప్పుకుంటున్నారిలా. నాడు తెలంగాణ శిశువు పురిట్లోనే పోతే బాగుండు అని వెయ్యి కండ్లతో ఎదురుచూశారు ప్రత్యర్థి పార్టీల నేతలు. వాళ్లు ఆశించినట్టే విద్యుత్తు, వ్యవసాయం, పారిశ్రామిక సంక్షోభాలు చుట్టుముట్టాయి తెలంగాణను. నీళ్లు లేక పంటలెండి అన్నదాతలు ఆత్మహత్యలపాలయ్యారు. విద్యుత్తు చాలక పరిశ్రమలు మూతపడ్డయి. ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. అన్నదాతలతో సహా కూలీలు, కార్మికులు, నిరుద్యోగులు పొట్టచేతబట్టుకొని పొరుగు రాష్ట్రాలకు వలసపోయారు. నాటి దుర్భర పరిస్థితిని ఎత్తిచూపుతూ, ప్రత్యేక తెలంగాణ ఒక విఫల ప్రయోగం అన్న ప్రచారానికి కొందరు, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కొందరు కుట్రలు ప్రారంభించారు. అలాంటి కుట్రలు, సంక్షోభాల ఉప్పెనలోనూ పెనుగాలికి ఊగిపోతున్న కొమ్మ మీద ధైర్యంగా కూర్చున్న పక్షిలాగే, నిబ్బరాన్ని కోల్పోలేదు కేసీఆర్. ఎందుకంటే, ఆ పక్షి తన రెక్కల్ని నమ్ముకున్నట్టే, కేసీఆర్ తన జ్ఞాపకశక్తిని నమ్ముకున్నారు. జ్ఞానాన్ని మించిన శక్తి లేదంటున్నది భగవద్గీత. తక్షణమే కేసీఆర్ పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుత్తు కొన్నారు. క్రమంగా విద్యుత్తు స్వయంసమృద్ధి సాధన దిశగా పరిశ్రమించారు. మిషన్ కాకతీయలో భాగంగా వేలాది చెరువుల పునరుద్ధరణ, గొలుసుకట్టు రిజర్వాయర్లు, కాలువలు, భారీ ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించారు. వర్షాభావం, పర్యావరణ కాలుష్యాల బారినుంచి తెలంగాణను కాపాడేందుకు అడవుల పునరుద్ధరణకు పూనుకున్నారు. హరితహారం, గ్రీన్ చాలెంజ్, నర్సరీల పెంపకం, అడవుల్లో విత్తనాలు చల్లించడం, పండ్ల మొక్కలు నాటించి కోతుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయడం, అడవుల చుట్టూ లోతైన కందకాలు తవ్వించడం తదితర కార్యక్రమాలు చేశారు. తద్వారా 19 శాతానికి పతనమైన అడవులను ఏడేండ్లలో 29 శాతానికి ఎక్కదీశారు. గ్రామ గ్రామానికి నర్సరీ ద్వారా అటవీ పునరుద్ధరణను నిరంతర ప్రక్రియగా రూపొందించారు. తద్వారా వర్షాలు పుష్కలంగా కురిశాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. వ్యవసాయానికి నిరంతర విద్యుత్తును అందించారు. దాంతో ఏండ్ల తరబడి మూలనపడ్డ బోర్లన్నీ వేగంగా నీళ్లు తోడిపోసినయి. అలా నీళ్ల జలజల, పంటల గలగల, రైతుల ముఖాలు కళకళలతో తెలంగాణ అంతటా సంపద సంగీతం వీనుల విందు చేసింది. 'నూరు శాతం సాగునీటి వనరులను పెంపొందించుకున్న భారత ఏకైక రాష్ట్రంగా నీతిఆయోగ్ నుంచి ప్రశంసలందుకున్నది తెలంగాణ. పంటలు, పశుగ్రాసం పెరగడంతో పేదలకు సబ్సిడీపై గొర్రెలు, బర్రెలు అందించారు కేసీఆర్. చెరువుల్లో చేప పిల్లల్ని వదిలి, ఎస్సీ, బీసీలకు వాటిని అప్పగించారు. గిరిజనులకు పోడు పట్టాలిచ్చి, వారితో సాగు చేయించారు. కోళ్ల పరిశ్రమలకు రాయితీలు ప్రకటించారు. అలా మిషన్ కాకతీయను బహుళార్థ సాధక ప్రాజెక్టుగా భాసింపజేశారు. అలాంటి ప్రణాళికాబద్ధమైన నిర్విరామ కృషి ఫలితంగానే చీకటి వెలుగుల ఆకలి తెలంగాణను, అతి స్వల్పకాలంలో వెలుగుల అన్నపూర్ణగా విరాజిల్లేలా చేశారు.

భారత ధాన్యాగారాలుగా ఖ్యాతిగాంచిన పంజాబ్, హర్యానాల కన్నా మిన్నగా వరి ధాన్యాన్ని పండించిన ఘనత దక్కించుకున్నది తెలంగాణ. పంటలు, పాడి, మాంసం ఉత్పత్తులు, వాటికి సమాంతరంగా ఐటీ ఉత్పత్తులు 100 శాతం నుంచి 400 శాతానికి వృద్ధి చెందాయి. దాంతో ప్రజల కొనుగోలు శక్తి బాగా పెరిగింది. జీఎస్టీ వసూళ్లలో టాప్ టెన్ రాష్ట్రాల్లో తెలంగాణ చేరడమే అందుకు నిదర్శనం. తలసరి ఆదాయ గణనలో రూ.3,08,732తో దేశంలోనే అగ్రభాగాన నిలిచింది తెలంగాణ. ప్రజల కొనుగోలు శక్తి ఎక్కడో, పరిశ్రమలక్కడ. అంతేగానీ, మోదీ, బాబు, రేవంత్‌ల ముఖాలను చూసి పరిశ్రమలు రావని బక్కచిక్కిన కేసీఆర్ నిరూపించారు. బీఆర్ఎస్ హయాంలో దేశదేశాల నుంచి 23 వేల పరిశ్రమలు రివ్వున వచ్చి తెలంగాణలో వాలాయి. 22.50 లక్షల మందికి ఉపాధి కల్పించినయి. అంతేకాదు, దేశం నలుమూలల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెలంగాణకు క్యూ కట్టారు. అందుకే నాడు తెలంగాణ భూముల ధరలు బంగారంతో పోటీ పడ్డయి. అందుకే, 'ది ప్లానింగ్ లీడర్ కేసీఆర్', 'ది ప్రొగ్రెసివ్ పార్టీ బీఆర్ఎస్' అన్న నానుడి దేశమంతటా మారుమోగింది. అందుకే 'దేశ్ కీ నేత' అని కేసీఆర్‌ను దేశం పిలిచింది. అంతేగాదు, వేలాది గురుకులాలు, జిల్లాకో మెడికల్ కళాశాల, ఒక పాలనా భవనం, ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు, దవాఖానలను సమర్థవంతంగా తీర్చిదిద్దడం, సర్కారీ విద్య, వైద్య రంగాలకు ప్రజాదరణను పెంపొందించడం లాంటి ఎన్నో పనులు చేశారు కేసీఆర్. ఆధ్యాత్మిక రంగంలోనూ పలు ఆలయాలు, మసీదులు, చర్చీల నిర్మాణాలకు, సుందరీకరణకు గణనీయంగా నిధులందించి, మతసామరస్యతను ప్రదర్శించింది బీఆర్ఎస్. శాంతిభద్రతల పటిష్ఠత ద్వారా మత కల్లోలాలు, ఉగ్ర విధ్వంసాలకు తావులేని ప్రశాంత తెలంగాణను రూపొందించారు. అలా సర్వతోముఖాభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా విరాజిల్లింది బీఆర్ఎస్. నిర్మలమైన తాగునీటిని అందిస్తున్న మిషన్ భగీరథ రూపకల్పన, తరతరాలుగా ఫ్లోరైడ్ బాధిత నల్గొండను, ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడం, సువిశాల ఎడ్యుకేషన్ హబ్‌లను ఏర్పాటు చేయడం, అపూర్వమైన ఐటీ హబ్, సురుచిర సుందర కళాత్మక సచివాలయం, సుందరవనంలో మహోన్నత అంబేద్కర్ విగ్రహం, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు, టీపాస్–ఐపాస్ పారిశ్రామిక విధానం, అపూర్వ ఆధ్యాత్మిక శిల్పకళా క్షేత్రంగా అపర తిరుమలగా యాదాద్రి రూపకల్పన, రాజధాని హైదరాబాద్‌ను హరితహారాలతో అలంకరించి క్లీన్ అండ్ గ్రీన్ సిటీ అవార్డును పొందడం, అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచ ఖ్యాతిని సంపాదించడం, రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ తదితర మానవీయ పథకాల సృష్టి వంటి అపూర్వ, అద్భుతాలను చేయగలిగిన ఏకైక పార్టీ బీఆరెస్సే. అలాంటి అద్భుతాల ప్రణాళికా రూపశిల్పి ఒక్క కేసీఆర్.. కేసీఆర్.. కేసీఆర్ అన్నది కుల, మత, పార్టీలకతీతంగా మెజారిటీ ప్రజల అభిప్రాయమంటున్నారు కొందరు పరిణతి చెందిన ఓటర్లు. కాంగ్రెస్ గురించి ఓటర్ల నోట వినిపిస్తున్న మాటలివీ. 'రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల హామీల ఎగవేతలు, నిత్యం అప్పులు–అమ్మకాలు, హైడ్రాతో చీకట్లో కూల్చివేతలు, కబ్జాలు–కమీషన్లు, కమీషన్ల వాటాల కోసం మంత్రుల మధ్య కొట్లాటలు, ప్రశ్నించేవారిపై కేసులు, ప్రతిపక్షాల మీద విచారణ కమిషన్లు, గల్లీ టు ఢిల్లీ విమాన ప్రయాణాలు, బీజేపీతో పగలు కుస్తీ, రాత్రిళ్లు దోస్తీ, ఓట్ల చోరీలు, నిత్యం డైవర్షన్ పాలిటిక్స్.. ఇవి తప్ప సగర్వంగా చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటైనా ఉందా రేవంత్–కాంగ్రెస్ పాలనలో?' అని నిట్టూరుస్తున్నారు ఓటర్లు. నాడు విల్లెక్కుబెట్టిన అర్జునుడు 'గురువు గారూ నాకు చెట్టు కొమ్మ మీది పిట్ట, దాని కన్ను తప్ప మరేమీ కనిపించడం లేదు' అన్నాడు. అలాగే నేడు జూబ్లీహిల్స్‌లో మెజారిటీ ఓటర్లు 'మాకు కేసీఆర్, కారు గుర్తు తప్ప, మరేమీ కనిపించడం లేదు' అని అంటున్నారు. నిజంగా ఇది శుభ పరిణామమే. ఎందుకంటే, జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయమంటే ఒక్క సునీతమ్మ విజయమే కాదు, భావి తెలంగాణ ప్రజా విజయానికి శుభ సూచికంటున్నారు సామాజిక శ్రేయోభిలాషులు. కాంగ్రెస్ గురించి ఓటర్ల నోట వినిపిస్తున్న మాటలివీ. 'రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల హామీల ఎగవేతలు, నిత్యం అప్పులు–అమ్మకాలు, హైడ్రాతో చీకట్లో కూల్చివేతలు, కబ్జాలు–కమీషన్లు, కమీషన్ల వాటాల కోసం మంత్రుల మధ్య కొట్లాటలు, ప్రశ్నించేవారిపై కేసులు, ప్రతిపక్షాల మీద విచారణ కమిషన్లు, గల్లీ టు ఢిల్లీ విమాన ప్రయాణాలు, బీజేపీతో పగలు కుస్తీ, రాత్రిళ్లు దోస్తీ, ఓట్ల చోరీలు, నిత్యం డైవర్షన్ పాలిటిక్స్.. ఇవి తప్ప సగర్వంగా చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటైనా ఉందా రేవంత్–కాంగ్రెస్ పాలనలో?' అని నిట్టూరుస్తున్నారు ఓటర్లు.

## ఇంగ్లిష్ రాదు డిజిటల్ చెల్లింపుల్లో కింగ్!

డబ్బు కావాలంటే ఇంతకు ముందు బ్యాంకుకో, ఏటీఎంకో వెళ్లాల్సిందే. రోజువారీ ఖర్చులన్నీ చేతుల మీది నుంచే జరిగేవి. 2006లో నోట్ల రద్దు లక్షల మందిని డబ్బు విషయంలో ఇబ్బందుల పాలు చేసింది. కానీ ఇప్పుడు పది రూపాయల కొత్తిమీర కట్ట కొన్నా స్కాన్ చేసి చెల్లిస్తున్నాం. బహుశా ప్రపంచంలో మరెక్కడా మన దేశమంత ఎక్కువగా డిజిటల్ చెల్లింపులు జరగడం లేదు. భారత్‌లో ఈ డిజిటల్ చెల్లింపుల విప్లవానికి శ్రీకారం చుట్టింది పేటీఎం సంస్థ. ఇప్పటికీ ఆ విభాగంలో దేశంలోనే ముందంజలో ఉన్న ఈ సంస్థను స్థాపించిన విజయ్ శేఖర్ శర్మ%ౌ% ఒకప్పుడు తిండికి కూడా ఇబ్బంది పడ్డారనీ, ఇంగ్లిష్ రాక సమస్యలను ఎదుర్కొన్నారనీ తెలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది.

నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండే ఇండియాలో డిజిటల్ చెల్లింపుల సేవలు విజయవంతం అవుతాయా%ౌ% ఓ పెద్ద సందేహం. మామూలు వారికే కాదు మేధావులక్కూడా! వారందరి అంచనాలనూ పటాపంచలు చేస్తూ అసలు చదువే రానివాళ్లు కూడా డిజిటల్ చెల్లింపుల సేవలను చక్కగా వాడుకుంటున్నారు ఇప్పుడు. దానికి కారణం పేటీఎం. సులభమైన పద్ధతుల్లో, వేగవంతమైన విధానాల్లో డిజిటల్ చెల్లింపులు చేసే వ్యవస్థను తీసుకొచ్చింది సంస్థ. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో చదువుకున్న వారితో పాటు దేశంలోని నిరక్షరాస్యులు కూడా ముందుంటారని నిరూపించింది. దాని వెనుక ఉన్న విజయ్ శేఖర్ శర్మ శ్రీమంతుల కుటుంబం నుంచీ ఏమీ రాలేదు.

### జీవితం విలువ

కొందరి విజయగాథల్లో ఆకలి కేకలు వినిపిస్తాయి. పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మది కూడా ఒకప్పుడు తిండికే కష్టాలు పడ్డ కథే. 'ఒకానొక సమయంలో దాదాపు రెండేండ్ల పాటు ఒక పూట తిండికి కూడా ఇబ్బంది పడ్డాను. ఆటోలో కాదు బస్సులో వెళ్లడానికి కూడా అవసరమైనంత డబ్బు లేక కొద్ది దూరం నడిచి, బస్సులో వెళ్లేవాడిని. అలాంటి జీవితం గడిపాను కాబట్టే డబ్బుకు విలువ ఇస్తాను. జీవితానికి విలువ ఇస్తాను' అని చెబుతారాయన.

1978లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు విజయ్. ఆస్తి లేక పోయినా చదువుకు మాత్రం ప్రాధాన్యం ఇచ్చే వారు కుటుంబ సభ్యులు. తండ్రి ఉపాధ్యాయుడు. తరగతిలో చురుగ్గా ఉండే విజయ్‌ని ఆంగ్లం మాత్రం భయపెట్టేది. ఆ కారణంగానే విద్యాభ్యాసమంతా హిందీ మీడియంలోనే కొనసాగించాడు. పుస్తకాలు కొనే స్తోమత కూడా లేకపోవడంతో మిత్రుల వద్ద వాటిని తీసుకొని, ఇంగ్లిష్ నేర్చుకోవడానికి కుస్తీ పట్టేవాడు. ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో చదువు పూర్తి చేసుకున్నాక, సొంతంగా ఏదైనా చేయాలి అనే ఆలోచనలో పడ్డాడు. అలా చాలా అధ్యయనాలు, ప్రయత్నాల తర్వాత తొలుత వన్ 97 పేటీఎం ద్వారా సెల్ ఫోన్ రీచార్జ్, బిల్లులు చెల్లించే సేవలు ప్రారంభించాడు.


### పదివేల కోట్లు

వన్ 97 కమ్యూనికేషన్ సంస్థను 2000 సంవత్సరంలో స్థాపించారు. వార్తలు, క్రికెట్ స్కోర్, జోకులు, పరీక్షా ఫలితాల లాంటి మొబైల్ కంటెంట్ పంపించే సంస్థగా ప్రారంభమైంది ఇది. దీని ద్వారానే 2010లో పేటీఎం( పే త్రూ మొబైల్ ) సేవలు ప్రారంభించారు విజయ్. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో భారత దేశం మొదటి స్థానంలో ఉందని చెబుతున్నది అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ నివేదిక. దీనిలో పేటీఎంది కీలక పాత్ర. డిజిటల్ చెల్లింపులకే పరిమితం కాకుండా యూపీఐ పేమెంట్స్, ఈ–కామర్స్, టికెట్ బుకింగ్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్, స్టాక్ బ్రోకింగ్ వంటి సేవల రంగానికి కూడా విస్తరించారు. పేటీఎంకు 2016లో జరిగిన నోట్ల రద్దు వరంగా మారింది. లక్షలాది మంది డిజిటల్ పేమెంట్లను నమ్ముకోక తప్పని పరిస్థితిని తెచ్చిపెట్టింది. అప్పుడు మనకున్న ఒక మంచి ఆప్షన్ పేటీఎం. ప్రస్తుతం 30 కోట్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తుండగా, దాదాపు 2 కోట్ల మంది వ్యాపారులు తమ లావాదేవీల కోసం పేటీఎం సేవలు ఉపయోగించుకుంటున్నారు. 2017లో రెండు బిలియన్ డాలర్లకు




పైగా ఆస్తితో యంగెస్ట్ ఇండియన్ బిలియనీర్‌గా రికార్డ్ సృష్టించారు శర్మ. అయితే అంతా సజావుగా ఏ ప్రయాణమూ జరగదు. ఇటీవల సంస్థ పేమెంట్ బ్యాంకు మీద ఆర్‌బీఐ కొన్ని ఆంక్షలు విధించినా వాటిని తట్టుకొని నిలబడ్డారు విజయ్. అప్పటికి కంపెనీ స్టాక్ బాగానే పడింది కూడా. అయితే తమ కంపెనీ తిరిగి నిలబడుతుంది అని భరోసాగా ప్రకటించారాయన. ఆ దారిలో అడుగులు పడుతున్నాయి కూడా! ప్రస్తుతం వన్ 97 కు విజయ్ శేఖర్ శర్మ సీఈఓగా ఉన్నారు. ప్రారంభంలో పెట్టుబడుల కోసం నిధుల సమస్య ఎదుర్కొన్న అదే కంపెనీలో ఇప్పుడు అలీబాబా, సాఫ్ట్ బ్యాంకు, వారెన్ బఫెట్‌లాంటి వారు పెట్టుబడి పెట్టే స్థాయికి దాన్ని తీసుకొచ్చారు. ఇక, ఆయన సొంత ఆస్తి విలువ దాదాపు 10 వేల కోట్ల రూపాయలు. అయినా సరే మధ్యతరగతి జీవితం గడపడానికే ఇష్టపడతారు. హిందీలో కపిల్ శర్మ షోలో మాట్లాడుతూ ఎవరైనా నెలకు లక్షన్నర, రెండు లక్షలతో హాయిగా జీవితాన్ని గడపవచ్చు అంటూ చెప్పుకొచ్చారు. తనలా ఉత్సాహంతో స్టార్టప్‌లు ప్రారంభించడానికి ముందుకు వచ్చే వారి ఆలోచనలు నచ్చితే పెట్టుబడి పెడతారు. ఒక సగటు కుటుంబం, సాధారణ చదువుల నుంచీ వేల కోట్ల రూపాయల సంపద దాకా ఆయన్ను నడిపించింది సొంతంగా ఎదగాలన్న తపన మాత్రమే. అది ఉంటే ఈ విజయ్ శేఖర శర్మలాగే ఎవరైనా విజయం సాధించవచ్చు.

## నువ్వులు మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.. రోజూ వాటిని ఇలా తినండి..



భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తింటున్న ఆహారాల్లో నువ్వులు కూడా ఒకటి. నువ్వులకు కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉంది. వీటిని ఎంతో కాలం నుంచి ఆహారంగా తింటున్నారు. నువ్వులతో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. నువ్వులతో తయారు చేసే తీపి వంటకాలు ఎంతో రుచిగా ఉంటాయి. నువ్వుల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్, వృక్ష సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. నువ్వులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నువ్వులను గుప్పెడు మోతాదులో తీసుకుని పెనంపై కాస్త వేయించి రోజూ తినాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నువ్వులను తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలను సైతం నయం చేసుకోవచ్చు.

**హైబీపీ ఉన్నవారికి..**

నువ్వుల్లో ఫైటో స్టెరాల్స్, లిగ్నన్స్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. నువ్వుల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నువ్వుల్లో ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

నువ్వుల్లో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్‌ను అధికంగా పొందవచ్చు. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు నువ్వులను రోజూ తింటుంటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. నువ్వుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం అధికంగా ఉంటాయి. అలాగే వీటిల్లో సెసమోల్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. అందువల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ ఉంటే..**

నువ్వులను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.

## సెబీ చీఫ్ బుచ్ రాజీనామా చేయాలి ఉద్యోగుల నిరసన

### సెబీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల నిరసనలు



క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉద్యోగులు నిరసనల బాట పట్టారు. అవినీతి ఆరోపణల్ని ఎదుర్కొంటున్న సెబీ చీఫ్ మాధబీ పురి బుచ్ రాజీనామాను కోరుతూ ఇక్కడి బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోగల హెడ్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున మౌన ప్రదర్శన ఇచ్చారు. బుచ్‌తోపాటు ఈ వ్యవహారంలో ఉన్న ఇతర అధికారుల కార్యాలయాల ముందూ నిరసనల్ని వ్యక్తం చేశారు. ఇందులో 200 మందికిపైగా పాల్గొన్నట్టు అంచనా.వీరిలో ఎవరూ మీడియా ముందు మాట్లాడలేదు. కానీ బుధవారం సెబీ విడుదల చేసి పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవాలని, సెబీ చీఫ్ రాజీనామా చేయాలని నినదించారు. సుమారు గంటన్నరపాటు ఈ నిరసనలు కొనసాగాయి. నిజానికి గతంలోనూ ఇదే తరహాలో సెబీ ప్రధాన కేంద్రం వద్ద ఆందోళనలు జరిగాయి. అయితే వాటికి, ఉద్యోగులకు ఎలాంటి సంబంధం లేదని అక్కడి ఉన్నతాధికారులు కొట్టిపారేశారు. ఆ నేపథ్యంలో తాజా ఉద్యోగుల నిరసన మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.అదానీ గ్రూప్ వ్యవహారంలో బుచ్ పాత్ర కూడా ఉందని, విదేశాల్లోని కొన్ని సంస్థల్లో ఆమెకు, ఆమె భర్తకు వాటాలున్నాయని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. అప్పట్నుంచి బుచ్ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆగస్టు 6న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు సెబీలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఉన్నతాధికారుల తీరు అస్సలు బాగాలేదంటూ దాదాపు 500 మంది ఉద్యోగులు లేఖ రాశారు. దీనిపై మీడియాలో వార్తలు రావడంతో సెబీ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ అంతా ఉట్టిదేనంటూ కొట్టిపారేసింది. ఇది ఉద్యోగులకు మరింత ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది.

**సహారా రూ.1,000 కోట్లు కట్టాలి**

సహారా గ్రూప్.. ఓ ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో 15 రోజుల్లోగా రూ.1,000 కోట్లను డిపాజిట్ చేయాలని సుప్రీం కోర్టు గురువారం ఆదేశించింది. అలాగే రూ.10,000 కోట్ల డిపాజిట్ కోసం ముంబైలోని వార్సోవా వద్దనున్న భూమి అభివృద్ధికి జాయింట్ వెంచర్ ఏర్పాటుకు అనుమతించింది.

## స్వచ్ఛభారత్‌తో మెరుగైన ప్రజారోగ్యం


**శిశు మరణాలు భారీగా తగ్గాయి: మోదీ**




స్వచ్ఛభారత్ మిషన్‌తో పరిశుద్ధ భారత్ కల సాకారమవుతోందని.. ప్రజారోగ్యం మెరుగవుతోందని ప్ర?ధాని నరేంద్ర మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు నిర్మించడంతో నవజాత శిశు, పిల్లల మరణాలు భారీగా తగ్గాయని చెప్పారు. ఈ విషయాన్ని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించిందని.. తనకు ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. 'ప్రజారోగ్యాన్ని కాపాడటంలో స్వచ్ఛ, సురక్షితమైన పారిశుధ్యమే కీలకం. భారత్ ఇందులో ముందున్నందుకు సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.స్వచ్ఛభారత్ కారణంగా భారత్‌లో శిశు మరణాలు తగ్గాయంటూ 'నేచర్' అనే బ్రిటిష్ జర్నల్ ప్రచురించిన కథనాన్ని ఆయన పంచుకున్నారు. అమెరికాలోని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. 2014లో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా దేశమంతటా మరుగుదొడ్ల నిర్మాణం అనూహ్యంగా పెరిగిందని.. దీంతో ఏటా 60 వేల నుంచి 70 వేల నవజాత శిశు, పిల్లల మరణాలు తగ్గాయని వారు వెల్లడించారు. మెరుగైన పారిశుధ్యంతో 5-30 శాతం వరకు పిల్లల మరణాలు రేటును తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.

## అఘాడీలో లుకలుకలు


**రాహుల్ సభకు ఉద్ధవ్ దుమ్మా**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర పర్యటనలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలకు శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే దుమ్మా కొట్టారు. సాంగ్లీలో రాహుల్ నిర్వహించిన బహిరంగ సభకు కూడా ఉద్ధవ్ గైర్హాజరయ్యారు. ఒకరోజు పర్యటనలో భాగంగా రాహుల్ ఇటీవల కన్నుమూసిన నాందేడ్ ఎంపీ వసంత్ చవాన్ కుటుంబ సభ్యులను తొలుత పరామర్శించారు. ఆ తర్వాత సాంగ్లీలో మాజీ మంత్రి పతంగ్ రావ్ కదం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాంగ్లీలో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సహా పలువురు కాంగ్రె స్ నేతలు హాజరయ్యారు.అయితే కార్యక్రమానికి హాజరుకాలేనని గతవారమే ఉద్ధవ్ చెప్పారని పతంగ్ రావ్ కదం తనయుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే విశ్వజిత్ కదం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల వేళ జరిగిన ఈ సభకు ఉద్ధవ్‌తో పాటు ఆయన పార్టీ నేతలెవ్వరూ హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. నవంబరు 2019 నుంచి 2022 జూన్ వరకూ శివసేన(యూబీ టీ), ఎన్సీపీ (ఎస్పీ), కాంగ్రెస్ సంయుక్తంగా మహావికాస్ అఘాడిగా ఏర్పడి మహారాష్ట్రలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మరోవైపు త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కూట మి తరపున సీఎం అభ్యర్థి ఎవరనేది తేల్చాలని ఉద్ధవ్ పట్టుబడుతున్న నేపథ్యంలో ఆయన గైర్హాజరు చర్చనీయాంశమైంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## 151 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. భారీ అమ్మకాల తర్వాత ఆసియా మార్కెట్లు గురువారం లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,469.79 నష్టాల్లో మొదలైంది. ఈ క్రమంలో సెన్సెక్స్ 82,617.49 పాయింట్ల గరిష్ఠానికి చేరుకోగా.. ఇంట్రాడేలో 82,130.44 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు 151.48 పాయింట్ల నష్టంతో 82,201.16 వద్ద ముగిసింది.నిఫ్టీ 53.60 పాయింట్ల నష్టపోయి.. 25,145.10 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,185 షేర్లు పెరగ్గా.. మరో 1,585 షేర్లు పతనమ్యాయి. మరో 99 మాత్రం మారలేదు. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, విప్రో, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. కోల్ ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్, గ్యాస్, రియాల్టీలో అమ్మకాలు.. మెటల్, ఐటీ, టెలికాం మరియు మీడియాలో కొనుగోళ్లు కనిపించాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## వాటాదారులకు 1:1

## బోనస్ షేర్లు ఆమోదించిన రిలయన్స్ బోర్డు




వాటాదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వినాయక చవితి పండుగ కానుకను అందించింది. 1:1 బోనస్ షేర్ల జారీకి ఆ సంస్థ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రిలయన్స్ పేర్కొన్నది. ప్రస్తుతం షేర్‌హోల్డర్ల వద్ద ఉన్న రూ.10 విలువైన ప్రతీ ఫుల్ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు సమాన విలువలో మరో ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌ను ఉచితంగా ఇచ్చేందుకు తమ కంపెనీ బోర్డు సిఫార్సు చేసినట్టు బిలియనీర్ ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ఆర్ఐఎల్ ప్రకటించింది. ప్రస్తుతం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ)లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ విలువ రూ.2,987.15 వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో పోల్చితే 1.41 శాతం దిగజారింది.

**ఏడేండ్ల తర్వాత..**

రిలయన్స్ ఇన్వెస్టర్లకు ఇలా 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు దక్కడం గడిచిన ఏడేండ్లలో ఇదే తొలిసారి. ఇంతకుముందు 2017 సెప్టెంబర్‌లో ఇలాగే 1:1 బోనస్ షేర్లను కంపెనీ ఇష్యూ చేసింది. నాడు కంపెనీ షేర్ ధర దాదాపు రూ.700లుగా ఉన్నది. అంతకుముందు 2009-10లో వాటాదారులకు 1:1 బోనస్ షేర్లు దక్కాయి. అయితే తొలి బోనస్ 1980-81లో జారీ అయ్యింది. 3:5 నిష్పత్తిలో ఇచ్చారు.ఆ తర్వాత 1983-84లో 6:10తో ప్రకటించారు. 1:1 నిష్పత్తిలో మాత్రం తొలిసారి 1997-98లో జారీ చేశారు. మొత్తంగా రిలయన్స్ ఐపీవో దగ్గర్నుంచి ఇన్వెస్టర్లకు ఇది 6వ బోనస్. ప్రస్తుతం దేశీయ అతిపెద్ద కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఉన్న విషయం తెలిసిందే.నిజానికి ఇటీవల నిర్వహించిన కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలోనే ఈ 1:1 బోనస్ షేర్ల జారీ ప్రకటన అధికారికంగా వెలువడింది. అయితే తాజాగా జరిగిన బోర్డు సమావేశంలో దానికి ఆమోదముద్ర పడింది. కాగా, ఈ బోనస్ షేర్ల జారీ కోసం రికార్డు తేదీని త్వరలో ప్రకటించనున్నారు. ఇదిలావుంటే కంపెనీ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్‌ను రూ.15,000 కోట్ల నుంచి రూ.50,000 కోట్లకు పెంచుకోవడానికి కూడా కంపెనీ బోర్డు ఈ సందర్భంగా అనుమతిచ్చింది. దీంతో షేర్‌హోల్డర్ల అనుమతిని సంస్థ కోరుతున్నది.

## విద్యుత్ సర్‌చార్జీలతో పరిశ్రమలు విలవిల..!

## ఆందోళనలో పారిశ్రామిక వర్గాలు..!

- ఒక్కో యూనిట్‌పై రూ.1.40 భారం
- బకాయిలపై 18 శాతం వడ్డీ వసూలు
- ఇలాగైతే నడపలేమంటున్న ఇండస్ట్రీ వర్గాలు





రాష్ట్రంలో విద్యుత్తు దెబ్బకు పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి. సర్‌చార్జ్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టమున్నట్లు వడ్డిస్తుండటంతో పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందుతున్నారు. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తుపై అదనపు సర్‌చార్జ్ పేరుతో ఒక్కో యూనిట్‌కు రూ.1.40 వసూలు చేస్తున్నారు. ఇక బకాయిలపై కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ పేరుతో 18 శాతం వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తుండటంతో పరిశ్రమవర్గాలు లబోదిబోమంటున్నాయి. పరిశ్రమలు ప్రభుత్వ సంస్థల నుంచే కాకుండా ప్రైవేటు కంపెనీల నుంచి ఓపెన్ యాక్సెస్ పద్ధతిలో విద్యుత్తు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రస్తుతం ఓపెన్ యాక్సెస్ పద్ధతిపై నిషేధం ఉండగా, ఇప్పటికే ఈ విధానంలో విద్యుత్తును కొనుగోలు చేస్తున్న పరిశ్రమల నుంచి సర్‌చార్జ్‌తోపాటు స్టాండర్డ్ అడిషనల్ సర్‌చార్జ్ పేరుతో అదనంగా ఒక్కో యూనిట్‌పై రూ.1.40 చొప్పున వసూలు చేస్తున్నారు.ఇది పరిశ్రమలకు తలకుమించిన భారంగా మారింది. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తు కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని, అదనపు సర్‌చార్జ్‌ని ఎత్తివేయాలని పరిశ్రమవర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. వివిధ కారణాలతో మూతపడిన పరిశ్రమల విద్యుత్తు బకాయిలు భారీగా పేరుకుపోయాయి. ఆ బకాయిలపై 18 శాతం వడ్డీ భారాన్ని మోపుతున్నారు. నష్టాలతో మూతపడిన చాలా పరిశ్రమలు ఇప్పుడు మళ్లీ ప్రారంభించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ముందుగా తమ బకాయిలు తీర్చాలని విద్యుత్తు సంస్థలు పట్టుబడుతున్నాయి. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెట్టి విద్యుత్తు బకాయిలను పరిష్కరించాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

**విద్యుదుత్పత్తికి అనుమతించండి**

ఐఎస్‌టీఎస్(ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం) పథకం కింద కేంద్రం రూఫ్‌టాప్ సోలార్ ఎనర్జీకి భారీగా రాయితీలు అందిస్తున్నది. అయితే మన రాష్ట్రంలో రూఫ్‌టాప్ విద్యుత్తును ఒక మెగావాట్ సామర్థ్యం వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. కాగా, దీన్ని ఐదు మెగావాట్ల సామర్థ్యానికి పెంచుకునేందుకు వీలుగా తమకు నిరభ్యంతర ధృవపత్రం(ఎన్‌ఓసీ) ఇవ్వాలని పరిశ్రమాధిపతులు కోరుతున్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఏపెన్ యాక్సెస్ గ్రీన్ పాలసీకి సంబంధించి మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు.అలాగే, పరిశ్రమల్లో బాయిలర్ల ద్వారా విడుదలయ్యే వేడి వాయువుల (డబ్ల్యూహెచ్‌ఆర్‌బీ-వేస్ట్ హీట్ రికవరీ బాయిలర్స్)నుంచి విద్యుత్తు తయారుచేసుకునే అవకాశం కూడా కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వాయువులను చల్లార్చి గాలిలోకి వదలాల్సి వస్తున్నదని, దీనివల్ల అదనంగా నిర్వహణ భారం పడుతున్నదని చెబుతున్నారు. తమకు అనుమతిస్తే ఎవరి పరిశ్రమలో వారు కొంతమేరకు విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే వీలు కలుగుతుందని అంటున్నారు. విద్యుత్తుకు సంబంధించి వివిధ సమస్యలపై ఇటీవల తాము టీజీ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీకి వినతిపత్రం సమర్పించినట్టు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. తమ వినతులు పరిష్కరించకుంటే మునుముందు పరిశ్రమలు కొనసాగించడం మరింత కష్టమవుతుందని వారు వివరించారు.

## ఫార్మా విలేజీల్లేవ్.. క్లస్టర్లే!..

## 1,000-2,000 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రభుత్వ యోచన



**భూములు ఇచ్చేందుకు స్థానికులు ససేమిరా..**

ఫార్మాసిటీ స్థానంలోనే ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. సుమారు 1,000 నుంచి 2,000 ఎకరాల స్థలంలో ఈ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేయోచనలో సర్కార్ ఉన్నది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. సుమారు రూ. లక్ష కోట్ల పెట్టుబడితో 10 ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బయోఏషియా-2024 సదస్సు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. ముందుగా వికారాబాద్, మెదక్, నల్గొండలలో ఈ విలేజ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో విలేజ్‌ను వెయ్యి నుంచి రెండు వేల ఎకరాల్లో ఉంటుందని ఆయన తెలిపారు.అయితే ఈ మూడు జిల్లాల్లో ఒకేచోట 1000ఎకరాల భూమి అందుబాటులో లేదని కలెక్టర్లు తేల్చిచెప్పడంతో రాష్ట్ర సర్కార్ దీనిపై పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. కానీ ఎలాగైన వికారాబాద్‌లో ల్యాండ్ పూలింగ్ పద్ధతిలోనైనా ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. అయితే, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం ఆలస్యం కావడం, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చేదిలేదని స్థానికులు తేల్చిచేప్పడంతోపాటు వారిని చుట్టుముట్టి ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఫార్మాసిటీ కోసం గతంలో వచ్చిన దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉండటంతో ఆయా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైతే 2,000 ఎకరాల వరకైనా ఫార్మా క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలనుకుంటున్నారు. అయితే, గతంలో ప్రతిపాదిత ఫార్మాసిటీలో అన్ని రకాల ఔషధ పరిశ్రమల ఏర్పాటునకు వెసులుబాటు కల్పించాలని నిర్ణయించగా, తాజాగా ప్రతిపాదిత ఫార్మా క్లస్టర్‌లో కాలుష్యం కలిగించే బల్క్‌డ్రగ్ పరిశ్రమలను మినహాయించాలని నిర్ణయించారు.ఫార్మారంగంలో తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా హైదరాబాద్‌కు ఉన్న ప్రత్యేకతను సుస్థిరం చేసే విధంగా గత బీఆర్ఎస్ సర్కారు రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో సుమారు 14,029ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటునకు ప్రతిపాదించినది తెలిసిందే. మొదటి దశలో 8,900ఎకరాల్లో ఔషధ పరిశ్రమల ఏర్పాటునకు అవసరమైన ప్రణాళికలను కూడా గత ప్రభుత్వం సిద్ధం చేసింది.

## దిగొస్తున్న పసిడి మీ నగరంలో ఇవాళ బంగారం ధరలు ఎంతంటే



కొంత కాలంగా స్వల్పంగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు శుక్రవారం కూడా స్వల్పంగా తగ్గాయి. వారం రోజులుగా బంగారం ధరలో పెరుగుదల కనిపించడం లేదు. ఇవాళ బంగారం ధరలు రూ.100 మేర తగ్గాయి.ఈ ఏడాది భారత్‌లో బంగారం వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తున్నందున.. ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కాబట్టి.. గోల్డ్ కొనేవారికి ఇప్పుడే మంచి అవకాశం.దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.కోల్‌కతాలో10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750 వద్ద ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగార ధర రూ. 66,830కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,900 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750 వద్ద కొనసాగుతోంది.ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 72,750వద్ద ట్రేడవుతోంది.తెలుగు రాష్ట్రాలు..తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750గా ఉంది. విజయవాడలో కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750గా ఉంది. విశాఖపట్నం సహా ఏపీలోని ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.వెండి ధరలు...ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 85,800గా ఉండగా.. కోల్‌కతాలో రూ. 84,900, బెంగళూరులో రూ. 82,800 వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 89,900 గా ఉంది.

# ఎన్టీఆర్.. ఈ రిస్క్ క్లిక్కయితే... ఇది చిన్న విషయం కాదు.



ఎందుకంటే బాలీవుడ్‌లో హృతిక్ రోషన్‌కు స్టార్డం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా రేంజ్‌లో ఎన్టీఆర్ ఫాలోయింగ్ ఎప్పటికప్పుడు పెరుగుతోంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న తారక్, ఇప్పుడు బాలీవుడ్ గ్రీక్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్ 2' అనే మాస్ స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించడం తెలుగు ఇండస్ట్రీకి సెన్సేషన్ అయింది. టాలీవుడ్, బాలీవుడ్ హైప్‌ను కలిపి తెరపై మాస్ మ్యాజిక్ క్రియేట్ చేయడానికి ఎన్టీఆర్ రెడీ అవుతున్నాడు. ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు కూడా ఒకరకమైన ఇన్‌సెక్యూరిటీ ఉంటుంది. తమ ఇమేజ్, మార్కెట్, ఫ్యాన్ బేస్ అన్నింటినీ కాపాడుకోవాలనే ఒత్తిడితో పక్క హీరోలతో స్క్రీన్ షేర్ చేయడానికి చాలామంది ఎంతగానో ఆలోచిస్తారు. ముఖ్యంగా టాప్ లెవల్‌లో ఉన్నప్పుడు ఇది మరింత కష్టంగా మారుతుంది. అయితే, ఎన్టీఆర్ మాత్రం తన సాహసాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. హృతిక్ లాంటి స్టార్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేయడం వల్ల వచ్చే ఛాలెంజ్‌లను స్వీకరించాడు. ఎందుకంటే బాలీవుడ్‌లో హృతిక్ రోషన్‌కు స్టార్డం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో ఎన్టీఆర్‌కు ఉన్న ఫాలోయింగ్, ఎనర్జీ కూడా అదే రేంజ్‌లో ఉంటుంది. ఇద్దరూ స్క్రీన్‌పై పోటీగా కనిపించబోతుండడంతో ఫ్యాన్స్‌లో అనేక ఊహాగానాలు, అంచనాలు నెలకొన్నాయి. ఇలాంటి సిచువేషన్‌లో ఒక స్టార్ హీరో మరొక స్టార్ హీరోతో స్క్రీన్ షేర్ చేయడం నిజంగా గట్స్ తో చేసిన డెసిషన్ అని చెప్పాలి. దీనిని చాలా మంది కూడా గుర్తిస్తున్నారు. ఈ రిస్క్ తీసుకోవడం వల్ల ఎన్టీఆర్‌కు తాత్కాలికంగా ట్రోలింగ్, కాంపారిజన్‌లను ఎదుర్కోవాల్సి రావచ్చు. కానీ, దీన్ని విజయంగా మార్చుకుంటే, తారక్‌కు లాంగ్‌టెర్మ్‌గా బిగ్ మార్కెట్ దక్కే అవకాశం ఉంటుంది. బాలీవుడ్, పాన్ ఇండియా మార్కెట్‌లో తన స్థానాన్ని మరోసారి రుజువు చేసుకోవచ్చు. అంతేగాకుండా, ఇలాంటి మల్టీస్టారర్ మూవీలో తన పెర్ఫామెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంటే, ముందు ముందు ఎన్టీఆర్‌కు మరిన్ని భారీ ఆఫర్స్ రావడం ఖాయం. అలాగే నెక్స్ట్ సినిమాలకు మార్కెట్ లో డిమాండ్ కూడా పెరుగుతుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన సస్పెన్స్‌కి ఈ నెల 14వ తేదీతో తెరపడనుంది. ఆ రోజు 'వార్ 2' గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా ఎలాంటి టాక్ తెచ్చుకుంటుందో, ఎన్టీఆర్ హృతిక్ కాంబినేషన్‌లో ఎవరు విన్నర్ అవుతారో అన్నది త్వరలోనే తెలుస్తుంది. ఇప్పటివరకు రిలీజైన ట్రైలర్, సాంగ్స్‌తో మూవీపై బజ్ మాత్రం భారీగా పెరిగింది. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా ఇండస్ట్రీ మొత్తం ఈ కలయికపైనే ఫోకస్ పెట్టింది. మరి ఎన్టిఆర్ తీసుకున్న రిస్క్ ఎంతవరకు క్లిక్కువుతుందో చూడాలి.

# శ్రీలీల అప్పుడు మిస్సైనా ఇప్పుడు మిస్ కాలేదు





కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శ్రీలీల ఆ తర్వాత తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్ లో సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా కొనసాగుతుంది. శ్రీలీల నుంచి రీసెంట్ గా రిలీజైన కొన్ని సినిమాలు ఆమెకు అనుకున్న సక్సెస్ ను ఇవ్వకపోయినా అమ్మడికి ఆఫర్లు మాత్రం తగ్గడం లేదు. కేవలం తెలుగు లోనే కాకుండా పలు భాషల్లో తన సత్తా చాటుతోంది శ్రీలీల.ప్రస్తుతం తెలుగులో పవర్ స్టార్ సరసన ఉస్తాద్ భగత్‌సింగ్ తో పాటూ మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన విషయం తెలిసిందే. దాంతో పాటూ తమిళంలో సుధా కొంగర దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న పరాశక్తిలో కూడా నటిస్తోంది. అయితే ఇప్పుడు శ్రీలీల తమిళంలో మరో క్రేజీ ఆఫర్ ను పట్టేసింది.గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తర్వాత అజిత్ కుమార్, అధిక్ రవిచంద్రన్ కలిసి మరో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. **AK** 64 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో ఉంది. ఈ అక్టోబర్ నుంచి సినిమా షూటింగ్ ను మొదలుపెట్టి 2026 సమ్మర్ లో సినిమాను రిలీజ్ చేయాలని చూస్తుండగా ఈ క్రేజీ ప్రాజెక్టులో శ్రీలీల స్థానం సంపాదించుకుంది.అయితే శ్రీలీల ఈ సినిమాలో అజిత్ కు హీరోయిన్ గా నటించడం లేదట. అజిత్ సరసన హీరోయిన్ గా ఎవరు నటిస్తారనేది మేకర్స్ ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. కానీ ఆ ఛాన్స్ కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టికి దక్కే అవకాశాలున్నాయని, ఈ విషయమై మేకర్స్ ఆమెతో డిస్కషన్స్ చేస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి శ్రీలీల అజిత్ తో కలిసి గుడ్ బ్యాడ్ అగ్లీలోనే నటించాల్సింది. అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. కానీ ఆఖరికి ఆ క్యారెక్టర్ ప్రియా ప్రకాష్ వారియర్ కు వెళ్లింది. ఈ సినిమాను కూడా గుడ్ బ్యాడ్ అగ్లీని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సింది కానీ ఇప్పుడు **AK** 64 ను రోమియో పిక్చర్స్ బ్యానర్ లో రాహుల్ నిర్మాతగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. చూస్తుంటే **AK** 64 క్యాస్ట్ అండ్ క్రూ తోనే మరిన్ని అంచనాలు క్రియేట్ చేసేలా అనిపిస్తుంది.

# ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అవుతోందా?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల విషయంలో ఎంతో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అలాగే కొత్తదనాన్ని ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతానికి రెండు భారీ సినిమాల షూటింగ్ లో బిజీగా ఉన్న డార్లింగ్, వరుసగా అభిమానులను సంబరాల్లో ముంచెత్తేలా చేస్తున్నాడు. ఇప్పటికే మారుతితో తెరకెక్కిస్తున్న "రాజా సాబ్" షూటింగ్ దాదాపు పూర్తి కాగా, డిసెంబర్ 5న విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.మరోవైపు, సంక్రాంతి 2026 కూడా విడుదల డేట్‌గా పరిశీలిస్తున్నారు. ఈ సినిమా లోని పాటలు మినహా మిగిలిన భాగం పూర్తయింది. ఇదిలా ఉంటే, ప్రభాస్ మరో ప్రాజెక్ట్ "ఫౌజీ" షూటింగ్ ను కూడా సమాంతరంగా చేస్తున్నాడు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఒక పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.ప్రేమకథ, యాక్షన్, భావోద్వేగాలతో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఫౌజీ షూటింగ్ సగం పూర్తయింది. రెండు నెలల్లో మిగిలిన భాగాన్ని కూడా పూర్తి చేయడానికి ప్రభాస్ పూర్తిగా డేట్స్ కేటాయించనున్నాడు..ఇపుడు ఫౌజీ చిత్రం రిలీజ్ డేట్ పై గట్టిగా చర్చ నడుస్తోంది. మేకర్స్ ప్రస్తుతం ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న విడుదల చేసే ప్లాన్ లో ఉన్నారని సమాచారం.గుడ్ ఫ్రైడే వీకెండ్ కావడంతో, ఆ సమయంలో పాన్ ఇండియా లెవెల్ లో మంచి వసూళ్లు రాబట్టేందుకు వీలుగా ఉంటుంది. త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ లో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రభాస్ ఫౌజీ షూటింగ్ ను స్పీడ్ గా పూర్తిచేయాలని ఉద్దేశంతో మరిన్ని బల్క్ డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. స్పిరిట్ సినిమాకు ముందు ఫౌజీ ను కంప్లీట్ చేయాలని ప్రభాస్ నిర్ణయించుకున్నారు.భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో వినూత్నమైన సెట్లు, గ్రాండ్ యాక్షన్ సీన్స్ తో ప్రేక్షకులకు మరో విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నారు. అలాగే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కు ఎక్కువ సమయం కేటాయించాల్సిన అవసరం ఉన్నందున, దర్శకుడు షూట్ ను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ హను కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక విడుదల తేదీ అధికారికంగా రాగానే ఫౌజీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.

# అనుష్క.. యోగా టీచర్ ఇంకా ఇబ్బంది పడుతోందా?



సీనియర్ హీరోయిన్ అనుష్క శెట్టి స్టార్ హీరోలతో సమానంగా స్టార్ డమ్ ను సంపాదించింది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్ లో అనేక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించింది. ఆమె అరుంధతి లాంటి సినిమాలో నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అయితే ఇటీవల కాలంలో ఆమె నుంచి యాక్షన్ సినిమాలు రాలేదు. కానీ, తాజా సినిమా ఘాటీతో మళ్లీ యాక్షన్ పాత్రలో కనిపించి కనువిందు చేయనుంది.క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ కానుంది. తాజాగా సినిమా నుంచి ట్రైలర్ కూడా రిలీజైంది. ఇందులో ఆమె లుక్స్ బాగా వైలెంట్ గా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆమె లుక్స్ పై రకరకాల కామెంట్స్ వస్తున్నాయి. లావైపోయినట్లు కనిపిస్తుందని ట్రోల్స్ వస్తున్నాయి. అయితే అనుష్క ఒకప్పుడు యోగా టీచర్. అలాంటి ఆమె శరీరాన్ని ఫిట్ గా ఉంచుకోవడంలో కష్టపడుతుందని అంటున్నారు.కెరీర్ లో తొలుత యోగా టీచరైన అనుష్క.. సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించింది. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి పనిచేసింది. అరుంధతి, బాహుబలి సినిమాల్లో ఆమె పాత్రలు హీరోయిన్ గా ఇంకో స్థాయికి తీసుకెళ్లాయి. ఇక వేదంలో ఆమె పోషించిన పాత్రకైతే విమర్శకుల నుంచి సైతం అనుష్క ప్రశంసలు అందుకుంది.కానీ అనూహ్యంగా సైజ్ జీరో సినిమా ఒప్పుకోవడం ఆమె కెరీర్ గతిని పూర్తిగా మార్చివేసింది. ఈ సినిమా కోసం అనుష్క సహజంగానే చాలా బరువు పెరిగింది. మళ్లీ తగ్గించడానికి ఎంతో కష్టపడింది. కఠినమైన ఫిట్‌నెస్ మెయింటెన్ చేసినప్పటికీ, ఆమె ముందటి సైజ్ కు తిరిగి రావడం కష్టంగా మారింది. అయితే సినిమా కోసం బరువు పెరగడం ప్రశంసించదగినదే.. కానీ, ఆ తర్వాత యాథవిధిగా మాత్రం మారడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది.బాహుబలి సినిమాల తర్వాత అనుష్క.. భాగమతి, మిస్ శెట్టి-మిస్టర్ పొలిషెట్టి చిత్రాలలో నటించింది. రెండు చిత్రాలలోనూ, అనుష్కను క్లోజ్ షాట్లలో స్లిమ్ గా చూపించడానికి నిర్మాతలు గ్రాఫిక్స్ ను ఉపయోగించారని తెలిసింది. అప్పట్లో దీనిపై విమర్శలు కూడా వచ్చాయి. అనుష్క బయటి ఈవెంట్లకు రాకపోవడానికి ఇది కూడా ఒక కారణం అని టాక్. ఇటీవల బాహుబలి 10ఏళ్ల సెలబ్రేషన్స్ కు కూడా ఆమె బహిరంగంగా కనిపించలేదు.తాజాగా ఘాటి ట్రైలర్‌లో, అనుష్క కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై కూడా విమర్శలు వస్తున్నాయి. ఆమెను సన్నగా చూపించడానికి సీజీని ఉపయోగించినట్లు కనిపిస్తోంది. దీంతో అభిమానులు కాస్త, నిరాశ చెందారు. మరి సినిమా విడుదలైయ్యాక పరిస్థితులు ఎలా ఉంటాయో ముమ్ముందు చూడాలి!

# డిఫరెంట్ నేమ్ తో నాని ప్రయోగం




నేచురల్ స్టార్ నాని వరుస విజయాలతో మంచి జోష్ లో ఉన్నారు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూ సక్సెస్ అవుతూనే మరోవైపు నిర్మాతగా సినిమాలు నిర్మిస్తూ మంచి విజయాలను అందుకుంటున్నారు. ఆఖరిగా హిట్3తో ప్రేక్షకుల్ని పలకరించిన నాని, ఆ సినిమాతో ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. కాగా ప్రస్తుతం నాని ది ప్యారడైజ్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.నానికి దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందించిన శ్రీకాంత్ ఓదెల నే ది ప్యారడైజ్ సినిమాకు కూడా దర్శకత్వం వహిస్తున్నారు. దసరా తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా అవడంతో ది ప్యారడైజ్ పై మంచి అంచనాలున్నాయి. దానికి తగ్గట్టే సినిమాను అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్ కూడా ఆ అంచనాలను మరింత పెంచింది.శరవేగంగా షూటింగ్ ను జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి నాని పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ తో పాటూ క్యారెక్టర్ నేమ్ ను రివీల్ చేశారు మేకర్స్. ది ప్యారడైజ్ లో నాని జడల్ అనే పాత్రలో చాలా డిఫరెంట్ లుక్ లో కనిపించి ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. నాని క్యారెక్టర్ ను పరిచయం చేస్తూ అల్లికగా ప్రారంభమై, విప్లవంగా ముగిసిందంటూ మేకర్స్ పేర్కొన్నారు.ఇక మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో నాని రెండు జడలు వేసుకుని గడ్డం, మీసం తో పాటూ కళ్లద్దాలు పెట్టుకుని కనిపిస్తూ పోస్టర్ తోనే నాని మరోసారి కొత్తగా ట్రై చేస్తున్నాడనిపించేలా కనిపించారు. నాని కెరీర్లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ది ప్యారడైజ్ లో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ విలన్ గా నటిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 26న ది ప్యారడైజ్ రిలీజ్ కానుంది.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.